Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, నవంబర్ 20, 2024 | సంపుటి - 20 | సంచిక 52 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## 25నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

24న అఖిలపక్ష పార్టీల భేటీ : కిరన్ రిజిజు



న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరా రైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగ నున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జర పాలని నిర్ణయిం చినట్లు పార్ల మెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

2లో



విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

కిరాయ మూకలతో చెరేగితే చండాడుతాం

- దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

వరంగల్ : గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. మిగతా 2లో

## చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు

కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ

ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారాలు తగవని హెచ్చరిక



హైదరాబాద్ : మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమా ద్వారా నటి కంగనా రౌత్ అదే చేశారని మండిపడ్డారు. సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 2లో

## ఇందిరా గాంధీకి ఘనంగా నివాళి

నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనం గా నివాళులర్పించారు. మంగళ వారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పిం చారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. 2లో

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత

క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి

రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు



కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ... సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. హైదరాబాద్ : ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీ కరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీ కరించింది. 2లో

## ప్రభుత్వ భూములకు రక్షణకరువైందా..

అక్రమదారులను గుర్తించేది ఎన్నడూ..!!

అధికారులు సగం సర్వే చేస్తూ కాలయాపన..?

మొఖపై భూ అక్రమ దారులను తొలగించండి : ప్రజలు



**ధర్మారం తాసిల్దార్ అరిపొద్దిన్**

మండలంలో సర్వే కొనసాగుతుంది. మిగితా సగం పూర్తి చేస్తాము ఇప్పటి వరకు జరిగిన సర్వేలో మోఖపై ఉన్న ప్రభుత్వ భూమి ఎంత ఉన్నదని గుర్తించారు అధికారులు, త్వరలోనే సర్వే పూర్తి చేస్తారు..

**పెద్దపల్లి, ఆర్డీవో బొద్దుల గంగయ్య**

రామగిరి మండలంలోని బుధవరం పేట గ్రామంలో సర్వే చేయుటకు అధికారులు వెళ్ళటం జరిగింది. అక్కడ పూర్తి సర్వే అవగానే ధర్మారం మండలంలో మిగతా సర్వేను పూర్తి చేస్తాము.

**ధర్మారం, నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్) :** ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో ప్రభుత్వ భూముల సర్వే సగంలోనే పూర్తి చేసి ఆపేసిన అధికారులు మిగితా సగం భూ అక్రమాదారులకు వదిలి పెట్టరా అని ప్రజలు అనుకుంటున్నారు. మండలంలో రోజు రోజుకు నిరంతరాయంగా భూమి అన్యాక్రాంతం జరుగుతూనే ఉంది..? అధికారుల నిర్లక్ష్యమే భూ అక్రమాలకు దారి తీస్తుందని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అంటున్నారు. ప్రాజా పాలనలో పెదోనికి మొండి చెయ్యి చూపిస్తారా.. లేక అండగా పాలకులు నిలబడుతారా అనేది ప్రశ్నార్థకంగా మారిందని గుసగుసలు మొదలయ్యాయి మోఖాపై సర్వే చేయటం ప్రజలను మబ్బె పెట్టడానికేనా... అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూమి అక్రమంగా ఆక్రమించు కొని తిష్టవేసిన వారిని గుర్తించి ప్రభుత్వ భూమి కాపాడుతామని హామీ ఇచ్చిన పాలకులు 2లో

## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు



- హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా
- నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి
- లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్ : కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. 2లో

## మహారాష్ట్రలో నేడే పోలింగ్

288 స్థానాలకు పోటాపోటీ

అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కం ఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం 2లో

# చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు

2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు.కులగణన దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబడుతుందని అన్నారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ కులగణన ఉండబోతుందని చెప్పారు. వరంగల్ నగరంలో ఈరోజు ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఇందిరా మహిళ శక్తి పేరుతో మహిళలను అనేక రంగాల్లో తీర్చిదిద్దుతామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ , బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇద్దరు ఒక్కటేనని విమర్శించారు. లగచర్లలో అమాయక గిరిజనులను ఒక రాజకీయ పార్టీ రెచ్చగొట్టి కలెక్టర్ పైన దాడి చేయించారని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి బీఆర్ఎస్ హయాంలో బలవంతంగా భూములు లాక్కున్నారని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

# మహారాష్ట్రలో నేడే పోలింగ్

పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటికీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

# పెరుగుతున్న చలి తీవ్రత



హైదరాబాద్ : రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైె సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్ల లాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని ఈటెల విమర్శలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరుపుతున్నాయా అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. మీ మేనిఫెస్టో ఏమయ్యింది. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హమీలు ఏమయ్యాయి. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్య లు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైందన్నారు. రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడు తున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది ? ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి. చట్టాన్ని మరిచిపోయి బాసుల మాట వింటున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూములు లాక్కోవడానికి నీ అయ్య జాగీరు కాదని హెచ్చరించారు.. రేవంత్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. గతంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలుగా పనిచేసిన వారు బిల్లుల కోసం పోతే పది శాతం కమిషన్ తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

# ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందా..

భూ అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కొరటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కోరిన వాళ్లపై అధికారులు చర్యలు తీసుకోక పోవటం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రజలు అడుగుతున్నారు. ప్రభుత్వాలు మారినా పెదోనికి అన్యాయమే జరిగే విధంగా అధికారులు పాలకులు వ్యవహరిస్తున్నారని ప్రజలు తమ అవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సింగాపూర్ గ్రామంలో సుమారు 6 వందల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం జరిగిందని రెవెన్యూ అధికారుల సర్వే రిపోర్టులు ఉన్నప్పటికీ కాలయాపన చేయకుండా మొఖాపై ఉన్న భూ అక్రమ దారులను తొలగించి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అధికారులు తమ వద్ద ఉన్న భూ కబ్జా దారుల పేర్లను బయట పెట్టాలని ప్రజలు కోరుతున్నారు..

# ఇందిరా గాంధీకి ఘనంగా నివాళి

అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.

# అక్రమాలు కూల్చడమే కాదు...

### చెరువుల రక్షణకూ కఠిన చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

సంగారెడ్డి : అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్దరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌టీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

# ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!

### కంటతడిపెట్టించిన వీడియో

హైదరాబాద్ : రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుం డటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో

# మెరుగైన వైద్యం అందించేలా కృషి

## - 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ముందుగా ఆసుపత్రికి వచ్చేలా చూడాలి
## - ఎన్.సి.డి సర్వే తీరును ఎం.ఎల్.హెచ్.పిలు పర్యవేక్షించాలి
## - టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
## - వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, నవంబర్ -16: ( ది క్రైమ్ న్యూస్ ):** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు.మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందనిలి, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు



తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీలేదు

## - ప్రజలకు అండగా ఉంటాం ప్రభుత్వ తీరును ఎండగట్టడానికి ఉద్యమిస్తాం
## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్, నవంబర్19(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీ లేదని, ఏదో ఘనకార్యం చేసినట్టు, రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దెర ముచ్చట్లు చెప్పుకోవడానికి సిగ్గుండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. కరీంనగర్ లోని బిజెపి జిల్లా శాఖ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టడానికి , ప్రజలకు అండగా నిలవడానికి బిజెపి శ్రేణులందరూ సమాయత్తం కావాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు , డిక్లరేషన్లు ఏమయ్యాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని ఏ ఒక్క గ్యారెంటీ ని కూడా పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఏడాది పాలన తో ఏ ప్రజానీకానికి మేలు జరగలేదని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ రోజుకో నాటకం ఆడుతుందన్నారు. మొదట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపి కేసుల పేరిట రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఆ అంశాలను పక్కదారి పట్టించిందన్నారు. ఆ తర్వాత డ్రగ్స్, హైడ్రా లాంటి అంశాలను తెరపైకి తెచ్చిందని, నేడు కులగనన సర్వే పేరిట రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆ విషయాన్ని మరిచిందన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించిందే తప్ప ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. , ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ తీరును ఎండ గట్టి, ప్రజలందరికీ న్యాయం



జరిగే వరకు బిజెపి తగిన పోరాటాలు చేస్తుందనీ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగ శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు భాససత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిల రమేష్ , ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , బూట్ల రాజేంద్రప్రసాద్, కొరటాల శివరామయ్య, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రంగు భాస్కరాచారి, గుర్రాలవెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు , దండు కొమరయ్య, కరివేద మహిపాల్ రెడ్డి , నరసింహా చారి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, శ్రవణ్ , రాజు, ప్రవీణ్ రెడ్డి లతోపాటు జిల్లా, రాష్ట్ర బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఎల్లంకి రామారావు నియామకం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఐఎన్టియుసి యూనియన్ ఇటీవల ప్రకటించిన సెంట్రల్ కమిటీలో ఓసిపి-టు లో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న ఎల్లంకి రామారావు ను కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి కి, ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి సహకరించిన ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ నరసింహారెడ్డి, ధర్మపురి ఆర్జి-త్రీ ఏపీఏ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్టియుసి యూనియన్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్మి కుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని ఎల్లంకి రామారావు పేర్కొన్నారు.

# దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువరానివి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారతదేశాన్ని సేవలు చేసినవి మరవరానివని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారతదేశ తొలి ప్రధాని ఇందిరాగాంధీ 107వజయంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ అన్వర్ మరియు మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగుసత్యం, జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్, భూంపల్లి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రఫీక్, సీనియర్ నాయకులు ఎండి ముస్తాక్, దాసరి గట్టయ్య, శెవ్వ శంకరయ్య, గడప కృష్ణమూర్తి ,పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, నగునూరి నర్సయ్య, ఇంతియాజ్, పిల్లి శేఖర్ ,ఆనవేణి లక్ష్మీరాజ్యం, మల్యాల మహేష్, పంజా సాయిరాం,బిల్లా కృష్ణ, గుంజపడుగు రవి ,మహమ్మద్ యూసుఫ్, కాసరవి, ఇనగంటి శ్రావణ్, శౌకత్, మహమ్మద్ తాజ్, బొంపల్లి మల్లేష్, గెల్లు లింగయ్య , గుడిసెల స్వామి, చిప్పకుర్తి కనకయ్య ,చిప్పకుర్తి చంద్రయ్య, చాట్ల గట్టయ్య, నరిగే మల్లేష్ ,మాదాసు విజయ్, కాడిపల్లి సుమన్, మంతిని రామస్వామి, గర్రెపల్లి వెంకన్న,కమ్మగోని అనిల్,ఐలి సత్తయ్య, గొట్టె మల్లేష్, బత్తిని శ్రీటనివాస్, బోనాల సత్యం, నల్లెల్లి శంకర్,దాసరి రామస్వామి, చాట్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స

## - జూలై నుంచి 36 మంది గుండె జబ్బులు గల చిన్నారుల గుర్తింపు - 26 మంది చిన్నారులకు చికిత్స పూర్తి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్ -16 ( ది క్రైమ్ న్యూస్ ):** జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరఫున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్ నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్ నీ అభినందిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నవంబర్ 23న జాబ్ మేళా నిర్వహణ

## - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి చొప్పదండి లోని కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 23న శనివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ సంస్థలో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్, 4 ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులు, 2 హెచ్ ఆర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్, ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులకు బిఎస్సి అగ్రికల్చర్, హెచ్ఆర్ పోస్టుకు ఎంబీఏ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు పురుషులకు 50 సంవత్సరాలు, మహిళలకు 40 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నవంబర్ 23న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ప్రకటనలో తెలిపారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివెలు సమ్మిరెడ్డి



**కరీంనగర్ టౌన్, నవంబర్19(ది క్రైమ్ న్యూస్):** శంకరపట్నం మండలం పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రంలో అధికారులు , మిల్లర్లు కుమ్మక్కై రైతుల ను నిలువు దోపిడి చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి ఆరోపించారు. శంకరపట్నంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల కాను 42 కిలోలు తూకం వేస్తూ, అదనంగా ఒక ట్రాక్టర్కు క్వింటాల్ ధాన్యాన్ని మిల్లర్లు కట్ చేస్తున్నారని తెలిపారు.తరుగు, తేమ పేరుతో ఒక్కొక్క రైతు నుండి ఒక లోడుకు రెండు క్వింటాలు ధాన్యాన్ని అదనంగా తూకం వేస్తున్నారన్నారు. ముఖ్యంగా 40 కిలోల సంచి వేసి మాత్రమే కొనుగోలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగానే అధికంగా తూకం వేస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. కనుక రేపటినుండి కొనుగోలులో 40 కిలోలు సంచి తో మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోళ్ల విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మరీ ఓదేలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, చలిగంటి సంపత్, కనకం అశోక్, సహదేవ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్, బాపురావు ,కనకం కుమార్, సంతోష్ ,మహేందర్, తాజ్, బాకారపు రమేష్, మక్కేర సతీష్, జీడి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** ఉమ్మడి కమాన్ పూర్ మండలం ప్రస్తుత రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 21న 10:30 నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయం రామగిరి మండల తాసిల్దార్ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ శాఖ వారికి ప్రకటన ద్వారా తెలియజేయడమైనది అని ఈ ఓ తెలిపారు. అలాగే మాజీ ప్రజాప్రతినిధులు పూర్వ ప్రముఖులు ప్రజలు హాజరుకావాలని కోరారు.



# సంపాదకీయం

## హద్దులుదాటుతున్న రాజకీయాలు !

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్‌ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నస్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్‌ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నికుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్‌ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్‌ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్‌ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నాన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్‌ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవ హకుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు. రాజకీయాల్లో మంచి వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి.

# సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం అఫిడవిట్




### గత నాలుగేళ్లలో భారీగా ఇసుక దోపిడీ

### నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు

న్యూఢిల్లీ : ఏపీలో గత నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీకి గురైనట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అఫిడవిట్‌ను సమర్పించింది. గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్ ద్వారా ఇసుక దోపిడీని ప్రభుత్వం అంచనా వేసింది. 13 ఎఫ్ఐఆర్‌లను ఏపీ ప్రభుత్వం నమోదు చేసింది. గత నాలుగేళ్లలో 465.36 హెక్టార్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని... దాదాపు 63 కేసుల్లో వివిధ సంస్థలకు ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జేపీ వెంచర్స్‌కు దాదాపు రూ. 18 కోట్ల జరిమానాను గ్రీన్ ట్రిబ్యునల్ విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. సెప్టెంబర్ 13న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి ఇసుక అక్రమాలను ఏపీ ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చింది. గత నాలుగేళ్లలో జరిగిన ఇసుక అక్రమాలన్నింటినీ 329 పేజీలలో సాక్ష్యాలతో సహా సుప్రీం కోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది. "రాష్ట్రవ్యాప్తంగా ఇసుక వనరులున్న ప్రాంతాల్లో జరిగిన అక్రమ తవ్వకాలను గుర్తించడానికి ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ) ద్వారా శాటిలైట్ ఇమేజ్‌లను ఉపయోగించి అధ్యయనం చేస్తున్నాం. అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఆధారంగా ఈ సంస్థ శాస్త్రీయమైన సాంకేతిక మద్దతు అందిస్తోంది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్‌ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి అధ్యయనాన్ని కొనసాగిస్తున్నాం. లోతైన అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 478 ఇసుక రీచ్‌ల జియో కోఆర్డినేట్స్‌ను ఏపీఎస్ఏసీకి అందించాం. ఇప్పటి వరకు అక్రమంగా ఇసుక తవ్విన 135 ప్రాంతాలను గుర్తించారు. దీనిపై తదుపరి విశ్లేషణ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏపీఎస్ఏసీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం 2021-24 మధ్యకాలంలో 465.26 హెక్టార్లలో 46,52,600 ఘనపు మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలింది. ఆగస్టు 23న సమర్పించిన అఫిడవిట్ ప్రకారం జేపీవీఎల్ సంస్థకు 9 కేసుల్లో షోకాజ్ నోటీసులు, రూ.916.19 కోట్లకు డిమాండ్ నోటీసులు జారీ చేసింది. దీనికి అదనంగా జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమా సంస్థలకు 27 కేసుల్లో షోకాజ్ నోటీసులిచ్చాం. ఆగస్టులో అఫిడవిట్ దాఖలు చేసే సమయానికి చర్యలు తీసుకోని సంస్థలపై ఇప్పుడు కొత్తగా 25 కేసుల్లో చర్యలకు ఉపక్రమించాం. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమాలతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన ఇతర సంస్థలపై మొత్తం 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. ఈ సంస్థలు చేసిన నేరాల తీవ్రత, దానివల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వేగంగా దర్యాప్తు జరిపి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డీజీపికి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర గనుల శాఖ అక్టోబర్ 18న లేఖ రాసింది. దీనికితోడు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంలో విఫలమైన జిల్లా గనులు, భూగర్భవనరులశాఖ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే అధికారులందరికీ షోకాజ్ నోటీసులిచ్చాం. ఇసుక అక్రమ తవ్వకాల చుట్టూ ఉన్న కార్యకలాపాలపై ఏసీబీ విచారణ కూడా చేయిస్తున్నాం. రాష్ట్రంలో చట్టవిరుద్ధమైన ఇసుక తవ్వకాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యవహారంలో పారదర్శకత తీసుకొచ్చి, అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టడానికి ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించాం" అని ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది.

# ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

### పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలకు ఛాన్స్

న్యూఢిల్లీ : త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గంలో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోదముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.

# విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు

### ఎన్నికల హామీలు అమలు చేయాలి

### పేదల ఇళ్లు కూల్చినందుకా విజయోత్సవాలు?

### ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్

కరీంనగర్ : విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఏపీ అసెంబ్లీలో అడుగుపెట్టిన డాక్టర్ వైఎస్ సునీత

అమరావతి : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె, డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి మంగళవారం ఏపీ అసెంబ్లీ వెళ్లారు. హోంమంత్రి వంగలపూడి అనితతో సునీత భేటీ అయ్యారు. వైఎస్ వివేకా హత్య కేసుపై చర్చించారు. అలాగే సీఎంవో అధికారులతోనూ ఆమె భేటీ అయ్యారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయానికి వచ్చిన సునీత.. సీఎంవో అధికాకారుతో సమావేశమై.. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి.. జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అదే విధంగా సుప్రీం కోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుకు సంబంధించి కేసు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అఫిడవిట్ వేయడంతో పాటు.. ఈ కేసు దర్యాప్తులో పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ముందుగా హోంమంత్రి అనితతో మాట్లాడిన సునీత.. ఆపై సీఎంవో కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించారు. తన తండ్రి హత్య కేసులో పురోగతికి సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోర్టు కేసులు, దస్తగిరి జైలు అధికారులకు రాసిన లేఖలపై అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి స్పందన రావాలని కోరుతున్నారు. తన తండ్రి హత్య కేసులో నిజమైన దోషులను శిక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు వైఎస్ సునీత విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఇదే అంశానికి సంబంధించి హోంమంత్రి అనితతో కూడా వైఎస్ సునీత మాట్లాడినట్లు సమాచారం. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో అవినాష్‌కు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సునీత సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై కొద్దిసేపటి క్రితమే సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ మొదలైంది. దీంతో పాటు సీబీఐ అధికారి రాంసింగ్‌పై దాఖలైన ప్రైవేట్ కంప్లైయింట్‌పైన విచారణ జరుగుతోంది. పిటిషనర్లతో కుమ్మక్కై పదేపదే హింసిస్తున్నారంటూ రాంసింగ్‌పై వెంకటకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై అలాగే నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, సునీతలపై దాఖలైన కేసులపైనా విచారణ జరుగుతోంది. సునీత, రాజశేఖరరెడ్డిల తరపున సీనియర్ కౌన్సిలర్ సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తున్నారు. అయితే సీబీఐ తరపున అలాగే అవినాష్ తరపున ఎవరూ హాజరుకాలేదు.

# సుదర్శన చక్రం తిరుగులేని ఆయుధం

తిరుమల : శ్రీమహావిష్ణుకు చెందిన అత్యంత శక్తివంతమైన ఆయుధమే సుదర్శన చక్రం.హిందూ పురాణాల ప్రకారం ఈ ఆయుధం చాలా శక్తివంతమైన ఆయుధం కావడమే కాకుండా దైవిక శక్తి కలిగి ఉండి దుష్టశక్తులను సంహరిస్తుంది. మానవుని జీవితంలో లేదా కుటుంబంలో జరుగుతున్న ప్రతికూల అంశాలకు కారణమైన దుష్టశక్తుల నుండి రక్షింపబడడానికి, నరదృష్టి తొలగించడానికి ఈ సుదర్శన హోమం చేయడం జరుగుతుంది. తమిళనాడు – చెంగల్పట్టు జిల్లాలోని తిరుపుళ్కుషి గ్రామంలో ఒకానొకప్పుడు ప్రజలు తీవ్రజ్వరంతో బాధపడుతుంటారు. ఆ సందర్భాన నిగమాతదేశికులవారు సుదర్శనాన్ని ఎంతో విశ్వాసంతో ప్రార్థిస్తారు. తను రచించిన రమణీయమైన సుదర్శనాష్టకాన్ని పఠిస్తారు. అప్పుడు ఆ గ్రామస్తులు జ్వరపీడ నివృత్తులై ఆరోగ్యవంతులవుతారు.చక్రత్తాళ్వార్లు సర్వకాల సర్వావస్థల యందు కూడ భగవానుని సన్నిధానంలోనే ఉంటారు. పెరుమాళ్ళు హిరణ్యాక్షుని సంహరించిన సందర్భం లో చక్రత్తాళ్వార్లు వరహాస్వామివారి కోరలరూపంలో ఉన్నారని విశసించబడుతోంది. హిరణ్యాక్షుని చీల్చిన నరసింహుని పదివేళ్ళకు ఉండే నఖాల రూపంలో సుదర్శనుడు ఉన్నాడంటారు. పరశు రామావతారంలో సుదర్శనం పరశువుగా మారినట్లు చెప్తారు. రామావతారంలో సుదర్శనం ఒక జ్యోతి ఆకారంలో రాముని అంటిపెట్టుకొని ఉండేదట. రాముని విల్లు అంబులుగా సుదర్శనం అవతరించిందని కూడా చెప్తారు. జ్యోతిశ్శాస్త్రరీత్యా గ్రహపీడ కలిగిన వారు ఆయా గ్రహాలను పూజించి నవగ్రహాది జపాలను చేస్తుండటం అద్వైతాది మతాలలో కనిపిస్తుంది. అయితే విశిష్టాద్వైతులు మాత్రం ఆయా బాధల నివారణార్థం సౌలభ్య చూడామణి స్తోత్రం, సుదర్శన కవచం, సుదర్శనశతకం, సుదర్శన నారసింహం, సుదర్శనాష్టోత్తర శతనామస్తోత్రాలను జపించటం, పారాయణం చేయటం సంప్రదాయంగా వస్తోంది. సుదర్శన ప్రతిష్టలు దర్శనమిస్తాయి. సుదర్శన విగ్రహాలకు ముందువైపు సుదర్శనుడు దర్శనమివ్వగా వెనుకవైపు నారసింహుడు దర్శనమిస్తాడు.దుర్మాంత్రికుల బెడదను నివారించేందుకు శ్రీరంగ క్షేత్రంలో శీసుదర్శన నారసింహామూర్తి ప్రష్టించబడిందని పెద్దలమాట. నేడు కూడా శత్రుభయ నివారణార్థం సుదర్శన నారసింహ మంత్రాన్ని పారాయణం చేయటం ఉంది. పరవిద్యాభేదనం, వశీకరణం, ఆకర్షణం,సంమోహనం అనే పేరుతో లభిస్తున్న వివిధ సుదర్శన మంత్రాల ప్రయోజనం, వాటి పేరే సూచిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు. చక్రాంకనం కానివాడు శ్రీవైష్ణవుడే కాదు అని విశిష్టాద్వైత సంప్రదాయ గ్రంథాలు తెలుపుతున్నాయి.



ఆధ్యాత్మికం

# పట్టణ అభివృద్ధికి పక్క ప్రణాళికలు

## - దశలవారీగా పట్టణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు
## - పెద్దపల్లి పట్టణ సుందరీకరణలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పట్టణ అభివృద్ధికి పక్క ప్రణాళికలు రూపొందించి దశలవారీగా పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడతామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. పెద్దపల్లి పట్టణంలోని 3,10,22 వ వార్డులల్లో మంగళవారం టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో కోటి 32 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైనేజీ ల నూతన నిర్మాణాల కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సి.సి రోడ్లు, డ్రైనేజీలు మరియు మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వచ్చే వేసవి నాటికి మంచినీటి కొరత కూడా లేకుండా అధికారులను అప్రమత్తం చేసినట్టు తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలకు కూడా నీరు అందే విధంగా చూస్తామని అన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే గారు తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు బోనస్ రూ.500 వందల చొప్పున గత నాలుగైదు రోజులుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతోందని వివరించారు. ఈ నెలలోగా పట్టణంలో చేపట్టబోయే పనులకు శంకుస్థాపనలు పూర్తి చేసుకొని త్వరతగతిన పనులు పూర్తయ్యేట్టు చూస్తామని అన్నారు. పట్టణంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు కౌన్సిలర్లు తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పలు వార్డుల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే విజయరమణ రావు గారికి తెలుపగా వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలో వారి సమస్యలను అన్ని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు ఉప్పు రాజు, గాదె మాధవి, లైసెట్టి భిక్షపతి, నూగిళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 1503 రైతులకు బోనస్ కింద 5 కోట్ల 91 లక్షల పైగా బోనస్ చెల్లింపు

### - ప్రతి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ - సన్న రకం ధాన్యం కొనుగోళ్ల పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 1503 మంది రైతుల నుండి లక్ష 18 వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91 లక్షల 30 వేల 600 రూపాయల బోనస్ చెల్లించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్న రకం దాన్యం ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నామని, ప్రతి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని, నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు మొత్తం 1503 రైతుల నుంచి లక్ష 18 వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91 లక్షల 30 వేల 600 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు దుప్పట్లు పంపిని



**జమ్మికుంట నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** భారత దేశ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మసీదులో ముస్లిం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

# 'చల్ల'అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు

## - డిసిసి ప్రధాన కార్యదర్శి సూర్య సమ్మయ్య





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబులపై చల్ల నారాయణ రెడ్డి మీడియా ద్వారా చేసిన అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు క్షమించరని డిసిసి ప్రధాన కార్యదర్శిసూర సమ్మయ్య హెచ్చరించారు. మంగళవారం పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో పత్రిక సమావేశం ఏర్పాటు విలేకరుల సమావేశంలో సమయ మాట్లాడుతూ చల్ల నారాయణ రెడ్డి బాగోతాన్ని ఎండ కడతామని హెచ్చరించారు. శ్రీధర్ బాబు మోచేతి నీళ్లు తాగి వందల ఎకరాలు, కోట్ల రూపాయలు సంపాదించి , అన్నం పెట్టిన దేవుని పై ఇలా అసత్య ప్రచారాలు చేయడం మానుకో చల్లా నారాయణ రెడ్డి అని హెచ్చరించారు. మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగచేయడానికి పుట్ట మధుకర్ ఆదేశాలతో మీరు ఎన్ని కుట్రలు చేసిన మంథని ప్రజల ఆరాధ్యదైవం శ్రీధర్ బాబు మరియు వారి తమ్ముడు శ్రీను బాబు అలాంటి నాయకుల పై మీ అత్య రాజకీయాలు చేయడం మానుకోవాలి అని అన్నారు, చల్లా నారాయణ రెడ్డి, పుట్ట మధుకర్ మీ జీవిత చరిత్ర మంథని ప్రజలందరికి తెలుసు తెలంగాణ ఉద్యమ ముసుగులో ఎదో ఒక్కసారి ఎమ్మెల్యే ప్రజలు అవకాశం ఇస్తే నీ హత్య రాజకీయాలు ప్రజలు అందరికి చూపించావు అని పేర్కొన్నారు. కానీ మంత్రి పెద్దపల్లి జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణ పొందితే అది చూసి ఓర్వలేక ఇలా అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ప్రజలకు అర్థం అవుతుంది అని స్పష్టం చేశారు. అటు కొకకోలా కంపెనీ తీసుకొచ్చి అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పన చేస్తున్న మంత్రి మీద ఇలా మాట్లాడం మీ నీచమైన సంస్కృతి అటు 1౹800 మెగా పవర్ ప్లాంట్, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పత్తిపక లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా రైతులకు నీరు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల రూపకల్పన చేసి తెలంగాణ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు. భారత కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల నాయకులుగా, తెలంగాణ ప్రభుత్వం లో క్రియాశీల మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు మీద వారి సోదరుడు శీను బాబు మీద అసత్య ఆరోపణలకు మంగళవారం బసంత్ నగర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధికార ప్రతినిధి తలారి శంకర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్,అర్కల సతీష్, మాజీ ఉప సర్పంచ్ బాలగొని కుమార్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బడవత్ శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ షకీల్ లాల్, ఎగోలాపు రమేష్ గౌడ్, సంపంగి కుమార్, తువ్వా సతీష్ యాదవ్, చిలగని రాజేష్, బడుగు మహేందర్, అంజి నాయక్, మహ్మద్ రఫీ, మహ్మద్ సఫీ, దాసరి సాగర్, వెగ్గిల్లపు అశోక్, సంపంగి లక్ష్మయ్య, గోలుకొండ శంకర్, ఇస్లావత్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరణంలోను వీడని రక్తసంబంధం





**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొలంపల్లికి చెందిన ప్యాట ఎల్లయ్య(70) అనారోగ్యంతో హైదరాబాద్ లోని నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మంగళవారం దహన సంస్కారాల్లో ఎల్లయ్య చితికి నిప్పు పెట్టుతున్న క్రమంలో ఎల్లయ్య చెల్లెలు నాగం రాజవ్వ అన్న మృతిని తట్టుకోలేక మృతదేహం మీద పడి ఏడుస్తూ అక్కడికక్కడే కుప్పకూలి మరణించింది. ఈ సంఘటనను చూసిన ఇరువురి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. తన అన్న లేదన్న నిజాన్ని తట్టుకోలేక తాను మరణించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేయడమే కాకుండా గ్రామంలో అందరినీ శోకసంద్రంలో ముంచెత్తింది.

# ఇంటింటి సర్వేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



**ముత్తారం.నవంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజులలో సర్వే పూర్తి చేయాలని, ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా ఫారాలు నింపాలని సూపర్వైజర్లు అందరూ సర్వే ఫారంలను తనిఖీ చేసి తప్పులు లేకుండా చూసి మండల పరిషత్ కార్యాలయంలో అందించాలని కోరారు. అదేవిధంగా సర్వే పూర్తయిన గ్రామ పంచాయతీలలో ఎవరైనా అందుబాటులో లేని కుటుంబాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని కోరుతూ గ్రామంలో డప్పు చాటింపు వేయాలని అన్నారు. అనంతరం ముత్తారం గ్రామంలో వాడవాడన సందర్శించి శానిటేషన్ పరిశీలించి,పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ చేస్తూ కంపోస్ట్ షెడ్డుకు తరలించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఇంటి పన్నులు ఈ నెల 30 లోపు 100శాతం వసూలు చేసి గ్రామపంచాయతీ పద్దుకు జమ చేయాలని, ట్రేడ్ లైసెన్సు అన్ని రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మంథని డిఎల్పిఓ కె.సతీష్ కుమార్,ఎంపిఓ బైరి కిరణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**కరీంనగర్ లీగల్ నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న శ్రీమతి ఇందిరాగాంధీ 107 వ జయతి వేడుకలు కరీంనగర్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లె పల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలోని ఇందిరా గాంధీ చిత్ర పటానికి లక్ష్మయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతు ఇందిరా గాంధి భారత దేశంలో మొదటి మహిళ ప్రధాన మంత్రి గా నాలుగు టర్మ్ లు చేశారని, ఆమె సేవా లను కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు ఆర్ దేవేందర్ రెడ్డి, రజనీష్, ఆర్ ప్రభాకర్, పి లక్ష్మణ్ రావు, బి నర్సింహా రెడ్డి, కె శంకర్, కొత్త ప్రకాశ్, సీనియర్ న్యాయవాదులు కాసుగంటి మాధవ రావు, పి ప్రభాకర్ రావు, టి పవన్ కుమార్, పి ప్రభాకర్ రావు, కె సంజీవ్ రెడ్డి, బి నర్సింహా రెడ్డి, చక్రధర్, లక్ష్మన్ రావు, పి రాజన్న, గోపాల్ రెడ్డి, ఎస్ సత్యం తదితులున్నారు.




# ముత్తారంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**ముత్తారం.నవంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ మహిళా శక్తికి, ధైర్య సాహసాలకు ప్రతీక ఇందిరా గాంధీ అని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బియ్యాని శివ కుమార్, తూటి రఫీ, గాదం శ్రీనివాస్, కొలిపాక నగేష్, బక్కతట్ల వినీత్, సింగనవేన సమ్మయ్య, బుర్ర రవీందర్, బుర్ర కృష్ణ, తిప్పని వెంకటేశం, లక్కి రెడ్డి నర్సింహా రెడ్డి, తదితరులున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి

## - టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుతో పాటు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం పెద్దపెల్లి పట్టణంలో యూనియన్ జిల్లా శాఖ మెంబర్ షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎనలేని కృషి చేస్తున్నదని అన్నారు. సంఘం సభ్యుల ప్రయోజనాలు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గానీ జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు, ఇంటి మంజూరు కోసం గతంలో అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అంతేకాకుండా పలుసార్లు ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా కూడా ఇప్పటివరకు జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ఇండ్ల సమస్య పరిష్కారం కాలేదన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో ఇదివరకే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌లకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా జిల్లాలో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసి, వచ్చే నెలలో జిల్లా మూడవ మహాసభలను నిర్వహిస్తామని బుర్ర సంపత్ కుమార్ అన్నారు. అనంతరం సంఘ సభ్యులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, జిల్లా కార్యదర్శి బాలసాని రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేష్, పులిపాక రామకృష్ణ, పెద్దపల్లి పట్టణ, రూరల్ శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు,ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి, సంఘ సభ్యులు, జర్నలిస్టులు కేతిరెడ్డి పవన్ రెడ్డి, అడిచర్ల రమేష్, బాలసాని వెంకటేశం, పంది కుమార్ యాదవ్, కొలిపాక కృష్ణ, పూరెల్ల శ్రావణ్, మోదుంపల్లి సాగర్, తిరుమల సురేష్, ఈదునూరి జైపాల్, సిహెచ్ రవికుమార్, వీర వేణి కిరణ్, రావుల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి నివారణకు అందరూ ఏకమవ్వాలి...

## - జమ్మికుంట ఎంపీడీవో భీమేష్



**జమ్మికుంట నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** క్షయ నివారణ విభాగం మరియు టీబి అలర్ట్ ఇండియా -ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారం తో వావిలాల, ఇళ్ళందకుంట పీ హెచ్ సి వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఈరోజు జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో భీమేష్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడి ఆ వ్యాధి నుండి మీరు విజేతలుగా మారారు కాబట్టి మిమ్ములను ఎంపిక చేసి మీకు ఈ శిక్షన యిస్తున్నారు అంటే మీరు ఇతరులకన్నా ప్రత్యేకమైన వారు. మీరు ఈ ట్రైనింగ్ లో టీబి వ్యాధి గురించి మంచి విషయాలు నేర్చుకొని సమాజంలో ఈ టీబి వ్యాధి నిర్మూలనకు గ్రామాలలో మీ వంతు సహాయం చేయాలని మీ ద్వారా సమాజంలో టీబి వ్యాధిపైన గ్రామపంచాయతి మీటింగ్స్ లో, స్కూల్స్ లో, మహిళా సంఘాల మీటింగ్స్ లో,అవగాహన కార్యక్రమాలు చేస్తూ ఈ వ్యాధి నిర్ములనకు సహకరించాలని కోరారు. టీబి వ్యాధి గురించి వ్యాధి లక్షణాల గురించి, వ్యాధి ఇతరులకు సోకకుండా వుండటానికి జాగ్రత్తల గురించి ఇల్లంతకుంట పి హెచ్ సి తులసిదాస్ వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం కొరకు ఆరోగ్య ఉపకేంద్రం వారీగా పి హెచ్ సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చారు శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది అని వావిలాల పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని జమ్మికుంట టీబి సూపర్ వైజర్ దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి లు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏసీఎస్ఎం కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని, మీ ద్వారా సమాజంలో వ్యాధిపైన అవగాహన కల్పించాలని దాని కొరకు మీకు ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతున్నాము వాటి ద్వారా ఎక్కడ ఎలా మాట్లాడాలో వారికి అవగాహన కల్పించారు. మరియు వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా పంచాయతి రాజ్ విభాగంతో కలిసి అన్ని డిపార్ట్మెంట్స్ సహకారంతో కరీంనగర్ జిల్లా లోని గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన ఎమ్ ఎల్ హెచ్ పి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి టిబి సూపర్ వైజర్, సధానందం హెల్త్ సూవర్ వైసర్ మరియు టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది తిరుపతి, గీతాంజలి పాల్గొన్నారు.

# ఈశా గ్రామోత్సవం పోస్టర్‌ని ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 23,24 వ తేధిలలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశా గ్రామోత్సవం క్రీడా పోటీల పోస్టర్ ని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆవిష్కరించారు. ఈ క్రీడా పోటీల్లో మహిళాలకు త్రో బాల్, పురుషలకు వాలి బాల్ పోటిలను నిర్వహిస్తున్నట్లు, ఇది కేవలం గ్రామాలకు సంబందించిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఈషా వాలంటీర్ గూడూరి మమత,సుశాంత్,నాగరాజు,శ్రవణ్, ఆకాష్ పాల్గొన్నారు.

# ముత్తారం మండలంలో ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెన్షన్

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో పనిచేసే ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం నాడు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం 11.30 గంటలకు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు ఉమ్మా కొట్టడం గమనించిన కలెక్టర్ , పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండలం ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి.ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి.నరేష్, కార్యాలయ సభ ఆర్డినేట్ ఎండి.ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయలో సిబ్బందిగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్ , జైపాల్ లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# సాంస్కృతిక కళాకారులచే ప్రగతి ప్రజాపాలన విజయోత్సవ వారోత్సవాల కళా ప్రదర్శన



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్19:** తెలంగాణ సాంస్కృతిక సారథి పెద్దపల్లి జిల్లా కళాకారులచే ప్రగతి ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా కళాయాత్ర రామగిరి మండలంలోని రామగిరి మండల కేంద్రంలో బేగంపేట, కల్వచర్ల గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు, ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పైన విజయోత్సవ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు చాలా ఉత్సాహంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు పాటల మాటల రూపంలో కళా ప్రదర్శనల ద్వారా ప్రచార వాహనములో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రోజుకు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతున్నది. ఈ యొక్క కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు రచయిత గాయకులు దయా నర్సింగ్, టీం లీడర్ ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, కోంద్ర వెంకన్న గౌడ్, సాన గుండారవీందర్,జిన్నారమ, దీకొండ శ్రావణ్, మంథని స్పందన, జెన్నీ శ్వేత, ఉప్పు స్పందన, కళాకారుల బృందం పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**ధర్మపురి నవంబర్ 19, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను స్థానిక నంది చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానేత చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు మృతుల కుటుంబాలకు పరామర్శ

## - మృతుని చిత్రపటానికి నివాళులర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** రామగిరి మండలం ములకలపల్లికి చెందిన మోత్కూరి శ్రీనివాస్ చిత్రపటానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,రామగిరి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ తండ్రి కీర్తిశేషులు శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోచం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుత శంకర్, గొర్రె నరేష్ యాదవ్, గుగులోత్ ప్రవీణ్ కుమార్, గిరవేన ప్రవీణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు





**ఇల్లందకుంట నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ గారి 107 వ జయంతి ఇల్లంతకుంట మండలంల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కమిటీ కార్యదర్శిగా గడ్డం తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) నవంబర్ 19:** సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియూసి) కేంద్ర కమిటీని ఐఎన్టియూసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి 135మందితో రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీ లోగల ఆర్జీ3 ఏరియాలో ఆరుగురికి అవకాశం ఇవ్వడం జరిగింది. ఇందులో రామగుండం 8వ కాలనీకి చెందిన సింగరేణి ఆర్జీత్రి ఓసి వన్ లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న గడ్డం తిరుపతి యాదవ్ ని సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా నియమించడం జరిగింది. గడ్డం తిరుపతి యాదవ్ గత 20 సంవత్సరాల నుండి ఐఎన్టియూసి, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ సేవలందించగా ఈ కమిటీలో వారికి కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి కి, సెక్రెటరీ జనరల్ ప్రసాద్ కి సహకరించిన ఐఎన్టియూసి నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, వడ్డేపల్లి దాసు, కోట రవీందర్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికుల సేవలో ఐఎన్టియూసి పరంగా పెద్దల సహకారంతో అన్నివేళలా కార్మికుల సమస్యల పరిష్కార దిశగా విశ్వాసంగా పనిచేస్తానని తెలిపారు. వీరి నియామకం పట్ల స్థానిక ఐఎన్టియూసి నాయకులు జక్కుల దామోదర్ రావు, కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జి.వెంకటస్వామి, ప్రవీణ్ రెడ్డి తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# మార్కెట్ యార్డ్ తరలింపుకు చర్యలు

- మున్సిపాలిటీ పారిశుధ్య విధులకు అవసరమైన వాహనాల ప్రతిపాదనలు అందించాలి
- పట్టణంలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి
- మంథని మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మంథని పట్టణంలో ఉన్న మార్కెట్ యార్డ్ తాత్కాలికంగా తరలించేందుకు అనువైన తలాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో మంథని మున్సిపాలిటీ పై అదనపు కలెక్టర్ అరుణా శ్రీ తో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో మార్కెట్ యార్డు ఉన్నచోట సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని , దీని కోసం మార్కెట్ యార్డ్ ను తాత్కాలికంగా తరలించేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పారిశుద్ధ్య విధులను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన పారిశుద్ధ్య వాహనాల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, వీధి దీపాల పనితీరు నిరంతరం పరిశీలించాలని, పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్ పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ.పిఆర్. గిరీష్ బాబు , జడ్పీ సీఈవో నరేందర్ , మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశద్రోహులం కాదు, మేము దళితులం..

- దళితులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలి
- రెండవ దళిత బంధు వెంటనే ఇవ్వాలి
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్



**హుజురాబాద్ నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** దళిత బంధు కోసం పోరాడే మేమంతా దేశద్రోహులం కాదని, దళితులమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, కరీంనగర్ పర్యటనలో భాగంగా ముందస్తుగా అదుపులోకి తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. నియోజకవర్గంలో సుమారు 5000 మంది దళితులకు రెండో విడత దళిత బంధు రాలేదని, వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసి ప్రభుత్వం రెండో విడత ఆపివేశారని అన్నారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బందు కోసం పోరాడితే తామేమి దేశద్రోహం కాదని, తమకు రెండో విడత దళిత బంధు అందిస్తే ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకు చేస్తామని ఆయన ప్రశ్నించారు. దళిత బందు కోసం శాంతియుతంగా ధర్నా చేస్తే తమపై కేసులు ఎందుకు నమోదు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**లక్షెట్టిపేట నవంబర్ 19(క్రైమ్ న్యూస్):** ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను మంగళవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సన్నపు, దొడ్డు ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని పరీక్షించారు.ధాన్యము కుప్పలు మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. రైతులు ధాన్యమును పొల్లు లేకుండా ఉంచాలని రైతులకు సూచించారు. మిట్టపల్లి ,హాజీపూర్ కేంద్రంలో తూకం వేసే యంత్రాలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం మండలంలోని కర్ణమామిడి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యము బస్తాలను స్వయంగా పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని ఐకేపీ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. సన్నలకు మద్దతు ధరతోపాటు 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం తూకం వేసిన వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కోరారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపణలు చేస్తున్నారని ,17 శాతం తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లలకు తరలిస్తున్నారని తెలిపారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని 17 శాతం తేమ మించకుండా కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్ ,తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, తదితరులు పాల్గొన్నారు.

## డ్యాంకట్ట పై చెట్లు కొట్టిస్తున్నందుకు సుడా చైర్మన్‌కు మానేర్ వాకర్స్ కృతజ్ఞతలు...



**కరీంనగర్ టౌన్, నవంబర్19(ది క్రైమ్ న్యూస్):** గత కొద్ది రోజులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగరంలోని అన్ని వాకింగ్ గ్రౌండ్ లలో వాకింగ్ చేస్తున్నారు.డ్యాం కట్ట పై చెట్లు బాగా పెరిగాయని కట్టపై పాములు రకరకాల కీటకాలతో ఇబ్బందులు పడుతున్నామని రెండు వైపులా చెట్లు పెరిగి నడవడానికి ఇబ్బంది పడుతున్నామని మానేర్ వాకర్స్ సుడా చైర్మన్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. వెంటనే ఎస్ఆర్ఎస్ పి అధికారులతో మాట్లాడి చెట్లు కొట్టిస్తున్నారని అందుకు మానేర్ వాకర్స్ అధ్యక్ష కార్యదర్శులు రేవోజు కనకాచారీ, ముస్కుల విద్యా సాగర్ రెడ్డి, అధ్యక్షులు ఆనందం వాకర్స్ తరపున నరేందర్ రెడ్డికి కృజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ముత్తారం.నవంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ సందర్శించి గత నెల విద్యార్థుల అస్వస్థతకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారితో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు.అన్ని సౌకర్యాలు బాగా ఉన్నాయని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ వద్ద నీరు నిల్వ ఉండకుండా సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, ముత్తారం ఎంపిడిఓ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ షఫీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా అక్బర్ అలీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియూసి) కేంద్ర కమిటీని ఐఎన్టియూసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి 135మందితో ప్రకటించారు. రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీ లోగల ఆర్జీ-త్రీ ఏరియాలో ఆరుగురికి అవకాశం ఇవ్వడం జరిగింది. ఇందులో రామగుండం 8వ కాలనీకి చెందిన సింగరేణి పనిచేస్తున్న షేక్ అక్బర్ అలీ ని సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. గత 25 సంవత్సరాల నుండి ఐఎన్టియూసి, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ సేవలందించగా ఈ కమిటీలో వారికి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షునిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం అక్బర్ అలీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐఎన్టియూసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి కి, సెక్రెటరీ జనరల్ ప్రసాద్ కి సహకరించిన ఐఎన్టియూసి నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, వడ్డేపల్లి దాసు, కోట రవీందర్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికుల సేవలో ఐఎన్టియూసి పరంగా పెద్దల సహకారంతో అన్నివేళలా కార్మికుల సమస్యల పరిష్కార దిశగా విశ్వాసంగా పనిచేస్తానని తెలిపారు. వీరి నియామకం పట్ల స్థానిక ఐఎన్టియూసి నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామ సభల ఆమోదంతో ఉపాధి హామీ పనులు

- ఉపాధి హామీ పనులకు ప్రణాళికలు సిద్ధం
- ఉపాధి పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు
- రామగిరి మండల ఎంపీడీవో శైలజా రాణి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్19:** రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి పనుల గుర్తింపు కోసం గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక స్పెషల్ఆఫీసరు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామ సభలో 2025-26 సంవత్సరానికి గాను ఉపాధి పనుల ప్రణాళిక తయారీపై చర్చించారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి గాను 2025-26 చేపట్ట బోయే పనులను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా రామగిరి మండల కేంద్రంలోని పన్నూర్ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో రామగిరి మండల ఎంపీడీవో శైలజా రాణి మాట్లాడుతూ గ్రామాల్లో 2025-26 సంవత్సరంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులను గుర్తించాలన్నారు. అవసరమైన పనులను గుర్తించి, గ్రామ పంచాయతీ ద్వారా తీర్మానం చేసి పంపితే, అట్టి పనుల నిర్వాహణ కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి గ్రామ పంచాయితీలో నమోదు చేయించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. గ్రామంలో కూలీలకు ఉపాధి కల్పన క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అర్హులైన ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించడంతోపాటు అడిగిన వారికి జాబ్ కార్డు లను అందిస్తారు. చాలా కుటుంబాలకు జాబ్ కార్డు ఉన్నా కూడా వంద రోజులు పూర్తయిన కుటుంబాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఇలాంటి సమస్యలను అధిగమించి అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమం లో ఏపిడి సత్యనారయణ , ఎంపీడీవో శైలజా రాణి, జీపీ స్పెషల్ఆఫీసరు రమేష్,ఎంపీవో ఉమేష్,ఈసీ లక్ష్మణ్ ,పీస్ ప్రేమలత, గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిర గాంధి జయంతి వేడుకలు



**ఎండపల్లి, నవంబర్ 19(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిర గాంధీ అని, దేశం కోసం వారు చేసిన సేవలు మరువలేనివనీ, ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం కోసం బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారని, అదేవిధంగా జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్ళిన వీర వనితని, దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చారని, దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి, రాంమోహన్ రావ్, గంద్ర శ్రీకాంత్ రావు,తాజా మాజీ ఎంపిటిసి లు రంగు తిరుపతి, మంజుల యూత్ అధ్యక్షులు పుదారి రమేష్ సందీప్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, సోంశెట్టి రమేష్, గుమ్ముల వెంకటేష్, సత్యనారాయణరావ్, మెరుగు నరేష్, ఉదయ్ గౌడ్, మల్లేష్ గౌడ్, వినోద్, రవి, రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్, ప్రవీణ్, హరీష్, నర్సయ్య ,ంరవి, నల్ల తిరుపతి, శ్రావన్ రెడ్డి, గాజుల లక్ష్మణ్, శ్రీనివాస్, సురేష్, జితేందర్, రాజేశం, రాకేష్, లక్ష్మణ్, దుర్గయ్య, మల్లేష్, రవి తదితరులు

# మరుగుదొడ్ల వాడకంపై విద్యార్థులకు అవగాహన

## కలెక్టర్ పమేలా సత్పతి



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో మానకొండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో "ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవ" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ లు ముఖ్య అతిధులుగా హాజరై పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.... బహిరంగ మూత్రవిసర్జనపై మరుగుదొడ్ల వాడకాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లను వాడుకుంటూ వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొందరు మరుగుదొడ్లను వాడకుండా బహిరంగ మూత్రవిసర్జన చేయడం ద్వారా అనారోగ్యాల పాలవుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎంతో డబ్బులు ఖర్చు చేసి మరుగుదొడ్లను నిర్మిస్తుందని, వాటి నిర్వహణ పాఠశాల యాజమాన్యం విద్యార్థులు బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వంట చేసేవారు భోజనాన్ని వడ్డించేవారు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఉపాన్యాసాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరలక్ష్మి, ఎంపీఓ కిరణ్ కుమార్, ఎంఈఓ మధుసూదనాచారి, నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ కిషన్ స్వామి, కన్సల్టెంట్ రమేష్, ఎంఐఎస్ వేణు, ఫెసిలిటేటర్లు కళ్యాణి, రవిందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరనీయం:బండి రమేష్





**కూకట్‌పల్లి నవంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** భారతదేశ విభజన అనంతరం ప్రధాన మంత్రులుగా నెహ్రూ, ఇందిరాగాంధీ వేసిన బలమైన పునాదులు దేశ అభివృద్ధిలో కీలకంగా మారాయని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆమె జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్లాపూర్, కేపిహెచ్బి, మూసాపేట, బాలాజీనగర్, బోయిన్ పల్లి డివిజన్లలో ఇందిరాగాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశ తొలి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధధి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశం కోసం ఆమె ప్రాణాలు సైతం కోల్పోయారన్నారు. నేడు ప్రపంచంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి సాధిస్తుందంటే అది నాటి ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వ పటిమ అన్నారు. పొరుగు దేశాలతో యుద్ధ సమయంలో కూడా ఇందిరాగాంధీ పలుసాహసోపేతం నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముఖ్యమైన నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షురాలు, యూత్ నాయకులు, మైనార్టీ నాయకులు, నాయకురాలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు, ఓ.బి.సి సెల్ నాయకులు, సీనియర్ నాయకులు, ఎస్.సి సెల్ నాయకులు, వివిధ సెల్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

## - కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ముత్తారం.నవంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండల కేంద్రంతో పాటు మచ్చుపేట, మైదంబండ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు.ఎంత దిగుమతి వచ్చింది. కోనుగోలు కేంద్రాలకు తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది. తేమ శాతం ఎంత ఉంది. టార్ఫాలిన్ కవర్లు ఇస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# సంక్షేమ పథకాలకు ఆధ్యురాలు ఇందిరా గాంధీ

## - రామగిరిలో ఘనంగా మాజీ ప్రధాని ఇంద్రగాంధీ 107వ జయంతి వేడుకలు

## - నివాళులర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదరిక నిర్మూ లనకు కృషి చేసిన నాయకురాలు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం రామగిరి మండల కేంద్రంలోని స్థానిక శ్రీపాద భవన్ ( ఐఎన్టీయూసీ కార్యాలయం)లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళ మాజీ ప్రధాని స్వర్గీయ ఇంద్రగాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి,వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు.జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు.దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు. దేశం కోసం ఆమెద చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని, ఆమె ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీ ఇందిరా ఫెలోషిప్ సంస్థను ఏర్పాటు చేసి మహిళలు రాజకీయాల్లో ఎదగటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత మహిళా మూర్తి అని కొనియాడారు. ప్రజల కష్టాలను చూసి గరీబీ హటావో రోటి కపడ అనే కార్యక్రమలను రూపొందించి ఆచరణలో పెట్టిన మహానేత అని అన్నారు. మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవ చేసి తన పరిపాలనలో బడుగు బలహీన వర్గాలకు పేదల సంక్షేమానికి తనదైన శైలిలో సామాన్యులకు సైతం ప్రభుత్వంఅందుబాటులో ఉండాలని అరుదైన పరిపాలన అందించిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఇందిరాగాంధీ చూపిన బాట నుంచి రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని కార్మిక శాఖ

## కార్యాలయంలో కమిషన్‌ల దందా

- కార్మిక శాఖ బాధ్యత ప్రైవేట్ వ్యక్తికి అప్పగింత
- డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెంకల సురేష్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** మంథనిలోని కార్మిక శాఖ కార్యాలయం అవినీతి అక్రమాలకు లంచగొండి అధికారులకు , దళారులకు కేరప్ గా మారిపోయిందని గతంలో అనేక పత్రికల్లో వచ్చినప్పటికీని నేటికీ మంథనిలోని కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో మాత్రం మార్పు రావడం లేదు. గత కొద్ది రోజులుగా మంథనిలోని కార్మిక శాఖ ఆఫీసులోలో ఒక ఉద్యోగి యొక్క సోదరుడు కార్మిక శాఖ ఆఫీసులోనీ కుర్చీ లో కూర్చుంటూ మధ్యాహ్న భోజనం సైతం ఆఫీసులోనే చేస్తున్నటువంటి తంతు నడుస్తుంది. అయితే సదరు ప్రైవేట్ వ్యక్తిని కార్మిక శాఖకు వెళ్లి ప్రశ్నించగా ఆఫీసులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు ఆఫీస్ పని పైన బయటికి వెళ్లారని ఎవరైనా వస్తే లేబర్ కార్డు అప్లికేషన్ ఇతర అర్జీలు తీసుకోమన్నారని అందుకోసమే తనను ఆఫీసులో కూర్చోమన్నారని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉంది. గతంలో పనిచేసిన లేబర్ అధికారి ఏ విధంగా అయితే దళారులతో కార్మిక శాఖను కొనసాగించారో అదేవిధంగా ఇప్పుడు కూడా పని చేస్తున్నటువంటి లేబర్ అధికారి దళారులకే అవకాశం ఇస్తూ కార్మిక శాఖలో లేబర్ కార్డులకు ఇతర లేబర్ క్లెయిమ్ లకు కాసులు వసూలు చేస్తున్నట్టుగా సమాచారం ఉంది. ఆఫీసులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులు ఆఫీసు పని పైన బయటకు వెళ్తే ఆఫీసు మూసివేసి ఆఫీసు బయట నోటీసు బోర్డులో విషయాన్ని తెలియజేయాలి గాని ఆఫీసు తెరిచి ప్రైవేటు వ్యక్తులను కూర్చోబెట్టడం ఏంటని స్థానికులు వాపోతున్నారు. కార్మిక శాఖలోనికి ప్రైవేటు వ్యక్తులు ప్రవేశించకుండా దళారులకు అవకాశం లేకుండా మంథని కార్మిక శాఖను కొనసాగించాలని మరల మంథని కార్మిక శాఖలో పని చేస్తున్నటువంటి ఉద్యోగుల పైన సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆఫీసులో కూర్చున్నటువంటి ప్రైవేట్ వ్యక్తి పైన ఉద్యోగుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని యెడల మంథనిలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ కార్యాలయంలో జరుగుతున్నటువంటి అవతకవతలపైనా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పెద్దపల్లి. జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్ కరీంనగర్ ,తో పాటు జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర లేబర్ కమిషనర్ ని కలిసి మంథనిలోని లేబర్ కార్యాలయంలో జరుగుతున్న వివిధ అక్రమాలపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# పేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం కోరుకంటి చందర్ కుమార్తె కోరుకంటి ఉజ్వల జన్మదినం సందర్భంగా శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక ద్వారా గోదావరిఖని ప్రధాన చౌరస్త పోచమ్మ గుడి వద్ద మహ అన్నదానం కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవ చేయడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణి జనగామ కవిత సరోజినీ బాదె అంజలి శ్రీధర్మశాస్త నిత్యాన్నాదాన వేదిక బాధ్యులు కౌటం బాబు చల్లా రవీందర్ రెడ్డి నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ పిల్లి రమేష్ బోడ్డు రవీందర్ నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ కిరన్ జీ సతీష్ ఇరుగురాల్ల శ్రావన్ చింటూ ముద్దసాని సంధ్యా రెడ్డి రమ్య లక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# టూల్ డౌన్ సమ్మెకూ పిలుపు

- కార్మిక సంఘ అధ్యక్షులు కౌశిక హరి
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన కేశోరం కాంట్రాక్ట్ కార్మికులు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** కేశోరాం కర్మాగార యాజమాన్యం కార్మికులకు బోనస్ చెల్లింపు విషయంలో మొండి వైఖరి అవలంబించడంతో కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరన్న సమ్మేకు పిలుపు ఇవ్వడం జరిగింది. అంధులో భాగంగానే కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస ఆధ్వర్యంలో మంగళవారం మొదటి, రెండవ, రాత్రి షిఫ్ట్, జనరల్ షిఫ్ట్ కార్మికులు విధులకు వెళ్లే సమయంలో నల్ల బడ్జు పెట్టి నిరసన తెలియజేయడం జరిగింది. సాయంత్రం జరిగిన గేట్ మీటింగ్లో కేశోరం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి మాట్లాడుతూ నేటి నుండి యాజమాన్యం దిగివచ్చేంత వరకు టూల్ డౌన్ సమ్మె కొనసాగుతుందని, పూర్తి బోనస్ వచ్చేంతవరకు ఉర్కనిది లేదని, హక్కులు సాధించాలంటే పోరాటం చేయాల్సిందేనని కౌశిక హరి అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు శ్రీనివాస్ వెంట పెరుమండ్ల రమేష్, బత్తిని సతీష్,సంపత్, తీగల తిరుపతి,కండె స్వామి, మల్కనూరి శ్రీధర్, సాదిక్ పాషా, ప్రసాద్, కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, అంజయ్యలతో పాటు బాడీ మెంబర్లు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# వ్యాపారం

## మార్కెట్‌ను శాసిస్తున్న ఈవీ కార్లు. స్పీడ్ అండ్ లుక్స్‌లో వీటికి ఏవీ సాటిరావంతే



రిమాక్ నెవెరా సూపర్ ఈవీ కారు ఎలక్ట్రిక్ మోటార్లు 1,914 బీహెచ్‌పీ పవర్‌తో వస్తుంది. ఈ కారు 2,360 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.74 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 415 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకుంటుంది. రిమాక్ ఆటోమొబిలిటీకు సంబంధించిన క్రొయేషియన్ కార్ కంపెనీ ఈ కారు తయారు చేస్తుంది. పినిన్ఫారినా బాటిస్టా ఈవీ కారు 1877 బీహెచ్‌పీ పవర్, 2,300 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గరిష్ట వేగం 350 కిలోమీటర్లుగా ఉంటుంది. ఈ కారు బ్యాటరీ ప్యాక్ రిమాక్ ద్వారా సరఫరా చేస్తుంది. ఈ కారు మొత్తం కార్బన్ ఫైబర్తో తయారు చేశారు. పినిన్ఫారినా బాటిస్టా ఓ స్టైలిష్ కారు అని ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అమెరికన్ ఈవీ కార్ మేకర్ అయిన లూసిడ్ లూసిడ్ ఎయిర్ సఫైర్ పేరుతో మొట్టమొదటి ఈవీ కారును రిలీజ్ చేసింది. టెస్లా మోడల్ ఎస్‌కు పోటీగా ఈ కారును రిలీజ్ చేశారు. ఈ కారులో ఉండే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్‌తో 1,234 బీహెచ్‌పీ పవర్, 1,939 ఎన్‌ఎం టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 330 కిలో మీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది. పోర్ష్చే టైకాన్ టర్బో జీటీ అనేది టైకాన్‌కు సంబంధించిన విప్లవాత్మక ఎడిషన్ టర్బో జీటీ కారు 1,019 బీహెచ్‌పీ పవర్‌తో 1,340 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గంటకు 305 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టెస్లా మోడల్ ఎస్ టెస్లాస్‌కు చెందిన ప్లాయిడ్ వెర్షన్ 1,020 బీహెచ్‌పీ పవర్‌తో 1,420 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ కారు గరిష్టంగా 320 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది.

## ఈ కంపెనీ గురించి తక్కువ మందికి తెలుసు! దీని షేర్ ఎంత లాభమో తెలుసా?

గ్లోబల్ వీసా ప్రాసెసింగ్, పౌరులకు ప్రభుత్వం అందించే సేవల అవుట్‌సోర్సింగ్ సర్వీసులు.. ఇవన్నీ అవుట్ సోర్సింగ్ మార్కెట్ లో ఓ భాగం. ఈ సెక్టార్ కు సంబంధించి ఏకైక లిస్టెడ్ కంపెనీ ఇంటర్నేషనల్. ఈ వ్యాపారానికి ఎక్కువ ఆస్తులు, మూలధనం అవసరం లేదు. నగదు ఉత్పత్తి బలంగా ఉంటుంది. ఇక వృద్ధి కోసం ఎక్కువ డబ్బును వెచ్చించాల్సిన అవసరం లేదు. వీటన్నింటితో పాటు, ప్రయాణ రంగంలో గ్లోబల్ రికవరీని దృష్టిలో ఉంచుకుని చూస్తే.. ఇది బలమైన సంస్థ. 2005వ సంవత్సరంలో పోర్చుగల్ రాయబార కార్యాలయానికి సేవలను అందించడం ప్రారంభించింది. కంపెనీ వ్యాపారం ఇలా ప్రారంభమైంది. మార్కెట్ వాటా ప్రయాణాల పెరుగుదల, మేజర్ కాంట్రాక్టుల రెన్యువల్ తో మెరుగుపడుతుందని భావిస్తున్నారు. అభివృద్ధిని ప్రోత్సహించడానికి, కంపెనీ ప్రభుత్వం నుండి పౌరుల సేవలు అంటే బ్యాంకింగ్ కరస్పాండెన్స్.. అంటే వ్యాపారంలోకి విస్తరిస్తోంది. వీసా ప్రాసెసింగ్, కాన్సులర్.. అంటే వ్యాపారం.. అసెట్ లైట్ లాంటిది. అంటే, ఆస్తుల కోసం పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. మరి ఈ కంపెనీ తక్కువ మందికే తెలిసినా.. దీని షేర్ ఎంత లాభమో తెలుసుకోవాలంటే ఈ వీడియో చూడాల్సిందే.

## సేవ చేయడం అభినందనీయం








**తొర్రూరు, ( ది క్రైమ్ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ తొరూరు వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన కోశాధికారి భోనగిరి శంకర్ జ్యోతిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నూతనంగా నిర్మించిన హాలుకు 15వేల రూపాయల విలువ గల పది ఫ్యాన్లను బహుకరించారు. సకల దేవతలకు నిలయమైన స్థానిక గోశాలలో గోవులకు 5000 రూపాయల విలువగల ఒక ట్రాక్టర్ గడ్డిని వితరణ చేశారు. కుమ్మరి కుంట్ల ఉన్నత పాఠశాలలో 8 వేల రూపాయల విలువ గల పోడియం ను విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య కి లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి చేత అందించడమైనది. భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు అందించి వారి గొప్పతనాన్ని వివరించారు . మధ్యాహ్నం ఒంటిగంటకు మహబూబాబాద్ రోడ్డు లోని హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో సుమారు 600 మందికి మధ్యాహ్నం భిక్ష (అన్న ప్రసాదం) అందించనైనది ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేసినందుకు వెంకటేశ్వర భక్తులు గోశాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మరి కుంట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం అయ్యప్ప భక్తులు శంకర్ జ్యోతిలను దీవించి శుభాకాంక్షలు తెలుపునైనది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ లయన్ సురేష్ లయన్ డాక్టర్ కుమారస్వామి లయన్ వజిన్ పల్లి శ్రీనివాస్, దారం ప్రసాద్ పాల్గొన్నారు

# బ్యాంకింగ్ సమస్యలు వేధిస్తున్నాయా..?

## వారికి ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కారం



ఇటీవల కాలంలో బ్యాంకింగ్ కస్టమర్లు విపరీతంగా పెరిగారు. కస్టమర్లు తరచుగా అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కోరుకుంటారు. ఏటీఎం ఉపసంహరణలు, బౌన్స్ అయిన చెక్కులు, కనీస నిల్వలను నిర్వహించడంలో వైఫల్యం వంటి సేవలకు బ్యాంకులు విధించే అధిక రుసుములను కస్టమర్లు తరచుగా ఉదహరించే సాధారణ ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు వ్యక్తిగత బ్యాంకులకు అంతర్గతంగా ఉంటాయి. బ్యాంకింగ్ ఇన్నర్ సర్కిల్స్ నుంచి పరిష్కారం అవసరం. ఇది సరిపోని కస్టమర్ సేవ వంటి సమస్యలను కలిగి ఉండవచ్చు. ఖాతాదారులు తరచూ బ్యాంకులు అందించిన సబ్‌పార్ కస్టమర్ సేవ గురించి బాధపడుతున్నారు. సుదీర్ఘ నిరీక్షణతో పాటు కస్టమర్ కేర్ నుంచి సరైన స్పందన రాకపోవడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో? తెలియక ఇబ్బందిపడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. అనధికారిక లావాదేవీలు, ఫిషింగ్, గుర్తింపు దొంగతనంతో సహా అనేక మోసపూరిత కార్యకలాపాలు కస్టమర్ల ద్వారా నివేదించారు. అదనంగా ఆలస్యమైన లేదా విజయవంతం కాని లావాదేవీలు, సరికాని బ్యాలెన్స్ డిస్‌ప్లేలు మరియు సిస్టమ్ లోపాలు వంటి ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సాంకేతికపరమైన చిక్కులకు ఫిర్యాదులు విస్తరించాయి. అధిక వడ్డీ రేట్లు విధించడం, వెల్లడించని రుసుములు విధించడం, అయాచిత రుణాలను అందించడం వంటి బ్యాంకుల ద్వారా అన్యాయమైన రుణ విధానాలపై కస్టమర్లు ఫిర్యాదులు చేశారు. బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్‌లు, క్రెడిట్ కార్డ్‌లతో సహా ఆర్థిక ఉత్పత్తులపై బ్యాంకులు తప్పుగా సూచించడంపై అనేక మంది కస్టమర్‌లు ఫిర్యాదులు చేశారు. ఇందులో నిబంధనలు మరియు షరతులకు సంబంధించిన పూర్తి సమాచారం అందించబడలేదు. భారతదేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అంబుడ్స్‌మన్‌కి ఫిర్యాదు చేయడం, దాని స్థితిని పర్యవేక్షించడం సూటిగా, అప్రయత్నంగా మారింది. అంబుడ్స్‌మన్ నుంచి సహాయం కోరే ముందు మొదట సంబంధిత బ్యాంకులో ఫిర్యాదును దాఖలు చేయడం తప్పనిసరి అని కస్టమర్‌లు తెలుసుకోవాలి. ఫిర్యాదు చేసిన 30 రోజులలోపు బ్యాంకు నుంచి ఎలాంటి స్పందన రాకపోతే లేదా ఫిర్యాదు పూర్తిగా లేదా పాక్షికంగా బ్యాంకు తిరస్కరిస్తే తదుపరి చర్య కోసం దానిని అంబుడ్స్‌మన్‌కు పంపవచ్చు. ఫిర్యాదు ఇలా ఏదైనా బ్యాంక్ ఎన్‌బీఎఫ్‌సీ లేదా చెల్లింపు సిస్టమ్ పార్టిసిపెంట్‌పై మీ ఫిర్యాదును సంబంధిత ఎంటిటీ తిరస్కరిస్తే లేదా మీకు సంతృప్తికరంగా పరిష్కరించకపోతే మీరు ఇప్పుడు ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లోని సీఎంఎస్‌కు ఫిర్యాదు చేయాలి. అనుకూలమైన ఆన్‌లైన్ ఫిర్యాదు దాఖలు, ట్రాకింగ్, అప్పీళ్ల ప్రారంభానికి ఏకీకృత ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. సీఎంఎస్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేసిన అన్ని ఫిర్యాదులు ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌కు సంబంధించిన కార్యాలయానికి లేదా ఆర్‌బీఐకు సంబంధించిన ప్రాంతీయ కార్యాలయాలకు పంపుతారు. ఈ వెబ్‌సైట్ అత్యంత వినియోగదారు-స్నేహపూర్వకంగా ఉంది. ఫిర్యాదును ఎలా ఫైల్ చేయాలి? ఫైల్ చేయడానికి అవసరమైన వివరాలు/పత్రాలు, ట్రాకింగ్ విధానాలు, అంబుడ్స్‌మన్‌కు వ్యతిరేకంగా అప్పీళ్లను దాఖలు చేయడానికి సూచనలను అందిస్తుంది. అదనంగా ఇది చిరునామాలు, మెయిలింగ్ జాబితాలతో సహా వినియోగదారుల రక్షణ సెల్‌ల కోసం సంప్రదింపు సమాచారాన్ని అందిస్తుంది.

## అనుమానమే ఆదా చేసింది.. మోసగాళ్లకు అదిరే జర్క్ ఇచ్చిన లాయర్



ప్రఖ్యాత లాజిస్టిక్స్ కంపెనీ, లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన వారిగా నటిస్తూ మోసగాళ్లు ముంబైకి చెందిన మహిళా న్యాయవాది నుండి రూ.80 లక్షలను స్వాహా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె అప్రమత్తంగా ఉండడం వల్ల ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదు. పోలీసుల కథనం ప్రకారం మోసగాళ్లు ఇటీవల 30 ఏళ్ల న్యాయవాదిని సంప్రదించారు. ఆమె ఇరాన్‌కు పంపడానికి ప్రయత్నించిన ప్యాకేజీలో సింథటిక్ డ్రగ్ ఎల్‌ఎస్‌డీ ఉందని ఆమెను భయపెట్టి కేసు పెడతామని బెదిరించి డబ్బు కొట్టేదామని ప్లాన్ వేశారు. అయితే ఆ లాయర్ ఎలా తెలివిగా వ్యవహరించి మోసాన్ని బయటపెట్టిందో? ఓ సారి తెలుసుకుందాం. తాము ఒక ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి చెందినవారమని, మీరు పంపిన పార్శిల్‌లో అనుమానిత పదార్థాన్ని వారు కనుగొన్నారని వారు ఆమెకు చెప్పారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైందని, కేసును మూసివేయడానికి ఆమె ఆధార్, పాన్ కార్డ్ వివరాలను కోరారు. ఆ తర్వాత వారు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీనియర్ పోలీసు అధికారి అని చెప్పి మరో వ్యక్తికి ఫోన్‌ను బదిలీ చేసినట్లు నటించారు. కేసు నుంచి బయటపడటానికి కాల్ చేసిన వ్యక్తి తన బ్యాంక్ ఖాతా నుండి 80 లక్షల రూపాయల చెక్కును అతను పేర్కొన్న ఖాతాలో జమ చేయమని కోరాడు.. అది ప్రామాణికమైనదిగా కనిపించడానికి వారు ఆమెకు అగ్రిమెంట్ కాపీని పంపారు. అయితే కేసు భయంతో ఆ న్యాయవాది తన బ్యాంకు ఖాతా వివరాలను కూడా మోసగాళ్లతో పంచుకున్నారు. అయితే ఆమెకు అనుమానం వచ్చి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకుని బాంద్రా పోలీసులను ఆశ్రయించింది. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అవగాహనతోనే సమస్యలు దూరం భారతీయ కస్టమ్స్ పేరుతో జరుగుతున్న మోసాలపై గత ఏడాది ఆగస్టులో ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. భారతీయ కస్టమ్స్ పేరుతో వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో కస్టమ్స్ డ్యూటీని చెల్లించాలని డిమాండ్ చేస్తూ మోసపూరిత కాల్‌లు, ఇమెయిల్‌లు, మెసేజ్‌లు, సోషల్ మీడియా పోస్ట్‌లకు బలైపోవద్దని కోరింది. వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో కస్టమ్స్ డ్యూటీ చెల్లించడానికి భారతీయ కస్టమ్స్ ఎప్పుడూ కాల్ చేయదని లేదా ఎస్ఎంఎస్‌లను కూడా పంపదని మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారతీయ కస్టమ్స్ నుండి అన్ని కమ్యూనికేషన్లు సీబీఐసీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నంబర్ (డీఐఎన్)ని కలిగి ఉంటాయని వివరించింది.

## సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఆర్టీసీ డిపో ముందు ధర్నా

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 19:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాల భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను కాపాడాలని, ఆర్టీసీ కార్మికులపై వేధింపులు ఆపాలని, ప్రజల అవసరాలకు సరిపోయే విధంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, గోరెంకల సురేష్, బావు రవి, మంథని లింగయ్య, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపెల్లి రాజయ్య, పల్లెర్ల ఆంజనేయులు,రాపెల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరా గాంధీ

**తొర్రూరు, ( ది క్రైమ్ న్యూస్):** గరీబీ హటావో నినాదంతో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కృషి చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరాగాంధీ ప్రధానిగా ప్రవేశపెట్టిన బ్యాంకుల జాతీయం,ఎస్సీ,ఎస్టీలకు భూమి పంపిణీ వంటి అనేక పథకాలు ప్రజలకు ఎప్పటికీ గుర్తుండి పోతాయని తెలిపారు. గిరిజనులు, దళితుల అభ్యున్నతికి ఆమె ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచారని గుర్తు చేశారు. తన హయాంలో రాజభరణాలు రద్దుచేశారని, బ్యాంకులను జాతీయం చేశారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ కుటుంబం వల్లనే దేశం ప్రగతిపథంలో అగ్రరాజ్యాల సరసన నిలిచిందని చెప్పారు. అనంతరం హన్మకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లడంతో జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, కిషన్ యాదవ్, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్,వెలుగు మహేశ్వరి,బిజ్జాల అనిల్, యశోద తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందికి సస్పెన్షన్ వేటు

**ముత్తారం.నవంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో పనిచేసే ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఆరుగురిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముత్తారం సందర్శనలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఉదయం 11.30 గంటలకు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. బయోమెట్రిక్, అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు డుమ్మా కొట్టడం గమనించిన కలెక్టర్ పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి. ఖాదర్ పాషా,జూనియర్ అసిస్టెంట్ వి.నరేష్,కార్యాలయ సబార్డినేట్ ఎండి. ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందిగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్,ఫయాజ్,జైపాల్ ఉన్నారు.


## వైద్యులు సూచించిన విధంగా యాంటిబయాటిక్స్ వాడాలి



**ముత్తారం.నవంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు రోగులకు వైద్యులు సూచించిన విధంగానే యాంటీబయాటిక్స్ వాడాలని తెలిపారు. యాంటిబయాటిక్స్ మందులు న్యాయబద్ధం అయిన వినియోగానికి మద్దతుగా మంగళవారం ప్రజలకు ఆయన అవగాహన కల్పించి అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంటిబయాటిక్స్ మోతాదుకు మించి వాడటం వల్ల అనేక సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని, అంతేగాకుండా వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని అన్నారు. వైద్యులు సూచించిన కోర్సును రోగులు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చందన

# బచ్చలికూరతో మెరిసే అందం..





ఆకుకూరలు ఆరోగ్యమే కాదు అందాన్ని కూడా ఇస్తాయి. అలాంటివాటిలో బచ్చలి కూర ఒకటి. నిజంగా బచ్చలి కూర బంగారమనే చెప్పాలి. ఒక్కసారి బచ్చలికూరను ఫేస్‌ప్యాక్‌గా వేసుకొని చూడండి.. మీరే ఆశ్చర్యపోతారు. బచ్చలికూర చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. బచ్చలికూరలో విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని పోషణ, ఆరోగ్యవంతంగా మార్చడంలో సహాయపడతాయి. ఇంట్లోనే బచ్చలికూర ఆకులతో ఫేస్ ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. బచ్చలికూరతో మెరిసే అందం.. ఒక్కసారి ట్రై చెయ్యండి. ఆకుకూరలు ఆరోగ్యమే కాదు అందాన్ని కూడా ఇస్తాయి. అలాంటివాటిలో బచ్చలి కూర ఒకటి. నిజంగా బచ్చలి కూర బంగారమనే చెప్పాలి. ఒక్కసారి బచ్చలికూరను ఫేస్‌ప్యాక్‌గా వేసుకొని చూడండి.. మీరే ఆశ్చర్యపోతారు. బచ్చలికూర చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. బచ్చలికూరలో విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని పోషణ, ఆరోగ్యవంతంగా మార్చడంలో సహాయపడతాయి. ఇంట్లోనే బచ్చలికూర ఆకులతో ఫేస్ ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. బచ్చలి కూరలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ముఖంలోని మలినాలను తొలగించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. బచ్చలికూరలో విటమిన్ సి, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది మొటిమలు కలిగించే బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ముఖంపై మచ్చలను కూడా తగ్గిస్తుంది. బచ్చలికూరలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. బచ్చలికూరలో విటమిన్లు, మినరల్స్ రెండూ ఉంటాయి. ఇవి చర్మాన్ని పోషించి ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. బచ్చలికూర ఫేస్ ప్యాక్ కోసం.. కొన్ని బచ్చలికూర ఆకులను తీసుకొని ఉడకబెట్టి పేస్ట్ చేసుకోవాలి. దానికి ఒక చెంచా పెరుగు వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖం మొత్తానికి అప్లై చేయాలి.15 నిమిషాలు అలాగే ఆరనివ్వాలి. ఆ తర్వాత శుభ్రమైన నీటితో కడిగేయండి. అలాగే రెండు చెంచాల బచ్చలికూర రసంలో ఒక చెంచా తేనె కలిపి ముఖానికి పట్టించి 10 నుండి 15 నిమిషాలు అలాగే వదిలేయండి. ఫేస్ బాగా ఆరిన తర్వాత శుభ్రమైన నీటితో కడిగేయాలి. రెండు చెంచాల శనగపిండిలో రెండు టేబుల్ స్పూన్ల బచ్చలికూర పేస్ట్, పాలు, కొద్దిగా నీటిని వేసి బాగా కలపండి. కావాలంటే, ఇందులో రోజ్ వాటర్ కూడా యాడ్ చేసుకోవచ్చు. తర్వాత ఈ పేస్ట్‌ను ముఖం, మెడపై అప్లై చేసి, 15 నిమిషాల తర్వాత కడగాలి. అయితే ఫేస్ ప్యాక్ వేసుకునేటప్పుడు బచ్చలి కూర ఆకులను తాజాగా ఉండేలా చూసుకోవాలి. ఈ ఫేస్ ప్యాక్ ను వారానికి రెండు మూడు సార్లు ఉపయోగించండి. కొందరికి దీని వాడకం వల్ల అలర్జీ రావచ్చు. అలాంటి వారు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

## మాటిమాటికీ జుట్టు రాలిపోతుందా? గుడ్డుతో ఈ హెల్దీ హెయిర్ ప్యాక్ ట్రై చేయండి



మన జుట్టు కెరాటిన్, అమినో యాసిడ్స్‌తో నిర్మితమై ఉంటుంది. ఇతర రసాయనాలు, కాలుష్యానికి గురికావడం, సూర్యరశ్మికి ఎక్కువ కాలం బహిర్గతం కావడం వల్ల జుట్టుకు సహజ సిద్ధంగా ఉండే ప్రోటీన్ విచ్ఛిన్నమవుతుంది. దీంతో జుట్టు రూట్ నుంచి బలహీనంగా మారుతుంది. మెరుపును కోల్పోయి, రాలిపోతుంది. తల దువ్వుకుంటే చాలా వెంట్రుకలు రాలిపోతాయి. దీనికి ముఖ్యమైన కారణాలలో ఒకటి ఆహారంలో అవసరమైన పోషకాలు లేకపోవడం. జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం సమతుల్యంగా ఉండాలి. పప్పులు, కూరగాయలు, చేపలు, మాంసం తప్పనిసరిగా తినాలి.ఆరోగ్యకరమైన మెరిసే జుట్టు కోసం ఇంట్లో తయారుచేసిన ప్రోటీన్ ప్యాక్‌లను ట్రై చేయాలి. ఏడాది పొడవునా ఇవి జుట్టు సంరక్షణకు ఉపయోగపడతాయి. గుడ్డులో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంచడంలో ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గుడ్డు తెల్లసొన, కొబ్బరి లేదా ఆలివ్ నూనె, తేనెతో ప్యాక్ తయారు చేసుకోవాలి. గుడ్ల వాసన నచ్చనివారు ఈ ప్యాక్‌లో మీకు నచ్చిన ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలపవచ్చు. ఈ పేస్ట్‌ను తల, స్కాల్ప్ మొత్తం అప్లై చేసి అరగంట సేపు అలాగే ఉంచాలి. తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. చుండ్రు సమస్య ఉంటే అందులో నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు. వారానికి ఒకసారి దీనిని అప్లై చేయాలి. గుడ్డు వాసన తట్టుకోలేని వారు పెరుగుతో ఈ ప్యాక్‌ను తయారు చేసుకోవచ్చు.



## పెదవులపై తేనెను పూయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు!

తేనె.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తేనెతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఇప్పటికే పరిశోధకులు నిరూపించారు. తేనె ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇందులో ఔషధ గుణాలు అంతా ఇంతా కాదు. చిన్నారుల నుంచి పెద్దల వరకు తేనెతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి.ప్రజలు తమ పెదాలను అందంగా, గులాబీ రంగులో మార్చుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తారు. కానీ ఇప్పటికీ వారు ఉపశమనం పొందలేరు. మీరు కూడా మీ పెదాల నలుపుతో ఇబ్బంది పడుతుంటే ఈ హోం రెమెడీని ప్రయత్నించడం ద్వారా మీరు మీ పెదాలను పింక్, అందంగా మార్చుకోవచ్చు. తేనెలో ఔషధ గుణాలు తేనెలో తినడానికి రుచిగా ఉండటమే కాకుండా ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ఇది శతాబ్దాలుగా చర్మ సంరక్షణ కోసం ఉపయోగిస్తున్నారు. తేనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇది పగిలిన, నల్లని పెదాలకు తేమను అందిస్తుంది. అంతే కాదు తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది వాపు,





చికాకును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఇది కాలిన పెదవులు, గాయాలను త్వరగా తగ్గిస్తుంది. నల్లటి పెదవులకు చికిత్స తేనెలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి పెదాలను రక్షించడంలో, నయం చేయడంలో సహాయపడుతుంది. అలాగే హానికరమైన బ్యాక్టీరియాను చంపడంలో కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. మీ పెదవులు నల్లగా లేదా పగుళ్లుగా మారినట్లయితే, మీరు తేనెను ఉపయోగించి మీ పెదాలను స్క్రబ్ చేయవచ్చు. దీని కోసం మీరు తేనెలో కొంత చక్కెరను మిక్స్ చేయాలి. తర్వాత పెదాలపై మృదువుగా మసాజ్ చేయాలి. పొడిబారకుండా ఉండేందుకు.. పెదవులపై చికాకును తగ్గించడంలో తేనె చాలా సహాయపడుతుంది. అలాగే పెదలు పొడిగా ఉంటే దానిని తొలగించి పెదాలను హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది పెదాలను ప్రకాశవంతంగా చేస్తుంది. పెదాలపై మాయిశ్చరైజర్‌ను నిర్వహించడానికి, చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి తేనె దివ్యౌషధంగా పరిగణించబడుతుంది. తేనెను ఇలా వాడండి: తేనెను నేరుగా పెదాలపై అప్లై చేస్తే లిప్ బామ్‌లా పనిచేస్తుంది. ఇది కాకుండా వేడి నీటిలో 1 చెంచా తేనె కలిపి ఒక ద్రావణాన్ని తయారు చేసి, అందులో దూదిని నానబెట్టి, పెదవులపై కొన్ని నిమిషాల పాటు ఉంచండి. నిద్రపోయే ముందు, పెదవులపై పలుచని తేనెను రాసి, రాత్రంతా అలాగే ఉంచి, ఉదయం కడిగేయండి. కొందరికి దీని వల్ల అలెర్జీ ఉండవచ్చని గుర్తుంచుకోండి. ఇది జరిగితే, ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

## మహిళల్లో ఆ సమస్యలను నివారించే సూపర్ ఫుడ్.. రోజువారీ ఆహారంలో తప్పక తీసుకోవాలి!



నేటి కాలంలో చాలా మంది మహిళలు సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారం, ధూమపానం, మద్యపానం, ఒత్తిడి, హార్మోన్ల మార్పులు దీనికి ముఖ్య కారణాలు. అంతేకాకుండా సిస్ట్‌లు, థైరాయిడ్ వంటి అనేక సమస్యలు కూడా మహిళల గర్భధారణకు ఆటంకంగా మారుతున్నాయి. ప్రెగ్నెన్సీ సమస్యను తగ్గించుకోవాలంటే ధూమపానం, మద్యపానం మానేయడంతోపాటు ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ విధమైన జీవనశైలి మార్పులు గర్భధారణ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రముఖ పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మహిళల్లో గర్భధారణ సమస్యలను నివారించడానికి ఆహారంతో పాటు జీవనశైలిలో మార్పులు చాలా ముఖ్యమైనవి. ప్రధానంగా ఆహారంలో 4 సూపర్‌ఫుడ్‌లను చేర్చుకోవాలి. ఇవి హార్మోన్లను మార్చడం ద్వారా సంతానోత్పత్తిని పెంచడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. అరటిపండు సహజంగా సంతానోత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇందులో విటమిన్ -6 ఉంటుంది. ఇది హార్మోన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఈ పండు పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రభావవంతంగా ఉంటుంది. అలాగే చర్మ సంరక్షణకు మాత్రమే కాకుండా కుంకుమపువ్వు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలో కుంకుమ పువ్వుకు చాలా ప్రాముఖ్యత ఉంది. జాఫ్రిన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వంధ్యత్వాన్ని నివారిస్తుంది. సంతానోత్పత్తిని పెంచుతుంది. ఆయుర్వేదంలో నెయ్యికి చాలా ప్రాముఖ్యత ఉంది. వివిధ శారీరక సమస్యలకు చికిత్స చేయడానికి నెయ్యి మూలికా ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి సంతానలేమిని నివారించడానికి ఆహారంలో నెయ్యిని చేర్చుకోవాలి. జీడిపప్పు, బాదం, పిస్తాలు గర్భాశయ సమస్యలను నయం చేయడంలో, సంతానలేమిని నివారించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ డ్రై ఫ్రూట్స్ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చుకోవాలి.

## ఆయిల్ ఫుడ్ తిన్నాక ఈ పదార్ధాలు తీసుకుంటే.. ఆరోగ్యం షెడ్డుకెళ్లకుండా ఉంటుంది..



ఈ కాలంలో మనం ఎంతవద్దనుకున్న ఆయిల్ ఫుడ్ తినకుండా ఉండలేము. కానీ ఆయిల్ ఫుడ్ అనేది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. అలాంటి సమయంలో ఆయిల్ ఫుడ్ తిన్నాక కొన్ని పనులు చేస్తే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది.ప్రోబయాటిక్: ఎంత ఆయిల్ ఫుడ్ తిన్నా కూడా.. పెరుగు లాంటి ప్రోబయాటిక్ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గ్యాస్ సమస్యలు రావు. అందులో ఉండే మంచి బ్యాక్టీరియా త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. వాము: జీర్ణ సమస్యలకు వాము చాలా బాగా పనిచేస్తుందని మన అందరికి బాగా తెలుసు. ఆయిల్ ఎక్కువ ఉన్న ఫుడ్ తినక వాముని నీటిలో మరిగించి.. ఆ నీళు తాగితే వెంటనే ఉపశమనం లభిస్తుంది. వేడి నీళ్లు: ఉదయాన్నే లేచిన వెంటనే ఒక గ్లాస్ వేడి నీళ్లు తాగడం చాలా మంచిది. ఇలా ఏదైనా ఆయిల్ ఫుడ్ తిన్నప్పుడు కూడా వెంటనే వేడి నీళ్లు తాగితే ఎసిడిటీ సమస్య రాకుండా ఉంటుంది. ఫైబర్ ఫుడ్: ఆయిల్ ఫుడ్ తిన్నా కొన్ని గంటలు.. పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటూ ఉంటే.. తిన్న ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. గ్రీన్ టీ/అల్లం టీ: మన శరీరంలో ఉన్న వ్యర్ధాలను బయటకు పంపించటానికి గ్రీన్/అల్లం టీ బాగా ఉపయోగపడుతుంది .. బాడీని డీటాక్స్ చేయడంలో.. ఈ రెండు ఉపయోగపడతాయి. వాకింగ్: ఆయిల్ ఫుడ్ తిన్న తర్వాత కాసేపు వాకింగ్ చేసినా.. గ్యాస్, అజీర్ణం వంటి ఇబ్బందులు కలగవు అని నిపుణులు చెప్తున్నారు.

# 4-0తేడాతో గెలవడం మీ వల్ల కాదు..

# ఫైనల్‌ను మర్చిపోతేనే బెటర్

## సునీల్ గవాస్కర్ షాకింగ్ కామెంట్స్



భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య టెస్టు సిరీస్‌కు కొద్దిరోజుల సమయం మాత్రమే ఉంది. నవంబర్ 22 నుంచి ప్రారంభమయ్యే 5 మ్యాచ్‌ల ఈ సిరీస్ టీమ్ ఇండియాకు చాలా కీలకం.ఎందుకంటే ఈ సిరీస్‌లో భారత జట్టు 4-0 తేడాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరుకోగలదు. అయితే, ఆస్ట్రేలియాలో అలాంటి విజయం అసాధ్యమని టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ షాకింగ్ న్యూస్ చెప్పుకొచ్చాడు. ఓ ప్రైవేట్ ఛానెల్ చర్చలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాలో భారత జట్టు 4-0తో ఆస్ట్రేలియాను ఓడించడం అసాధ్యమని అన్నారు. కాబట్టి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో గొప్ప విజయంతో ఫైనల్‌కు చేరుకోవాలనే కలను పక్కన పెట్టాల్సిందే. బదులుగా, ఆస్ట్రేలియాలో సిరీస్ గెలవడానికి ప్రయత్నించండి అంటూ గవాస్కర్ సూచించాడు. టీమ్ ఇండియా అద్భుత విజయం సాధించాలనే కోరికను పక్కన పెట్టాలి. 4-0తో గెలుస్తామన్న అంచనాను పక్కన పెడితే, రెండు మూడు గేమ్‌లు గెలవడం చెప్పుకోదగ్గ విజయంగా మారుతుంది. సిరీస్ గెలుపొందడంపై టీమిండియా మరింత దృష్టి పెట్టాలని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. టీమ్ ఇండియా ఫైనల్ వెళ్లే దారి.. 5-0 లేదా 4-0: భారత్ 5-0 లేదా 4-0 తేడాతో ఆస్ట్రేలియాను ఓడించినట్లయితే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవడం ఖాయం. అయితే, ఈ సిరీస్‌లో టీమిండియా ఏ మ్యాచ్‌లోనూ ఓడిపోకూడదు. అంటే 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 4 విజయాలు, 1 డ్రా అనివార్యం. 4-1, 3-1, 3-0: ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌ను 4-1 లేదా 3-1, 3-0తో భారత్ కైవసం చేసుకుంటే, ఇంగ్లండ్-న్యూజిలాండ్ మధ్య జరిగే సిరీస్ ఫలితం కోసం ఎదురుచూడాల్సిందే. ఇక్కడ ఇంగ్లండ్ న్యూజిలాండ్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నా.. 4-1, 3-1, 3-0 తేడాతో టీమ్ ఇండియా గెలిచినా.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌లోకి ప్రవేశిస్తుంది. 2-0: ఆస్ట్రేలియాతో భారత్ 2 మ్యాచ్‌లు గెలిచి, 3 మ్యాచ్‌లను డ్రా చేసుకున్నప్పటికీ, ఫైనల్‌లోకి ప్రవేశించడంలో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్ల ఫలితాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇక్కడ న్యూజిలాండ్‌తో 1 మ్యాచ్‌లో గెలవడం టీమ్ఇండియాకు అనివార్యం. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ కివీస్‌ను అధిగమించి ఫైనల్‌కు చేరుకోవచ్చు. 3-2: ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌ను 3-2 తేడాతో టీమిండియా కైవసం చేసుకుంటే, ఇరు జట్ల మధ్య ఫలితం నిర్ణయాత్మకమవుతుంది. అంటే, ఇక్కడ ఇంగ్లాండ్ జట్టు న్యూజిలాండ్‌తో 1 టెస్ట్ మ్యాచ్ గెలవాల్సి ఉంటుంది. అదేవిధంగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో శ్రీలంక డ్రా చేసుకోవడం టీమిండియాకు అనివార్యం.

# 2025 ఐపీఎల్ వేలంలో పాల్గొనబోతున్న అండర్‌రేటెడ్ టాప్ 6 ఆటగాళ్లు



మరి కొన్ని రోజుల్లో ఐపీఎల్ మెగా వేలం షురూ కాబోతుంది. ప్రతిసారి వేలంలో అట్రాక్షన్ గా నిలిచే ప్లేయర్లు కొందరు ఉండగా.. మరికొందరు టాలెంటెడ్ ఆటగాళ్లు అండర్‌రేటెడ్ ప్లేయర్లు గానే ఉండిపోతున్నారు. ఈ ప్లేయర్లకు భారీగా ధర వెచ్చించకపోయిన కాని వాళ్లు తమ ప్రదర్శనతో మెప్పిస్తూనే ఉన్నారు. ఈ సారి కూడా ప్రాంచైజీలను ఆకర్షిస్తున్న ఆ ఆటగాళ్లపై ఓ లుక్కేద్దాం. 1. టీ. నటరాజన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కి ఆడిన నటరాజన్ మొత్తం 43 ఐపీఎల్ మ్యాచుల్లో 8.65 ఎకానమీతో 38 వికెట్లు తీసాడు. నటరాజన్ యార్కర్లలో స్పెషలిస్ట్. ముఖ్యంగా డెత్ ఓవర్లలో కట్టుదిట్టమైన బౌలింగ్ తో వికెట్లు తీయడంలో అతడు కీలకం. గతంలో గాయాల కారణంగా ఆటకు దూరమైనా, అతని అనుభవం టీమ్స్‌కు అమూల్యంగా మారవచ్చు. 2. నూర్ అహ్మద్ మునుపటి సీజన్లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడిన అహ్మద్ 18 ఏళ్ల వయసులోనే 10 ఐపీఎల్ మ్యాచులు ఆడి 7.8 ఎకానమీ రేట్ తో 11 వికెట్లు తీసాడు. లెగ్-స్పిన్‌లో అనేక వేరియేషన్లు చూపించగల అతని వికెట్ తీసే సామర్థ్యం ఫ్రాంచైజీలకు కీలకంగా మారుతుంది. 3. వైభవ్ అరోరా కొత్త బంతితో స్వింగ్ బౌలింగ్ చేయడంలో నైపుణ్యం కలిగిన వైభవ్, ఆరంభంలో వికెట్లు తీయడంలో నిపుణుడు. పంజాబ్ కింగ్స్ లో 9 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అరోరా 8 వికెట్లు పడగొట్టి 8.21 ఎకానమీ రేట్ తో కొనసాగుతున్నాడు. అతని ప్రతిభ ఐపీఎల్‌లో అతన్ని కీలక బౌలర్‌గా మార్చవచ్చు. 4. హర్‌ప్రీత్ బ్రార్ హర్‌ప్రీత్ బ్రార్ మంచి టాలెంటెడ్ ఆల్‌రౌండర్. ముఖ్యంగా కీలక సమయంలో వికెట్లు తీసి, అవసరమైనప్పుడు బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్న ఆటగాడు. 7.3 ఎకానమీ రేట్ తో 32 ఐపీఎల్ మ్యాచుల్లో పంజాబ్ కింగ్స్ తరపున 18 వికెట్లు తీసాడు. 5. మహేష్ తీక్షణ ఈ శ్రీలంక మిస్టరీ స్పిన్నర్ మధ్య ఓవర్లలో వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టు పరుగుల వేగాన్ని నియంత్రించగలడు. చెన్నై సూపర్ కింగ్స్ తరపున 23 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 7.45 ఎకానమీ రేట్ తో 24 వికెట్లు పడగొట్టాడు. 6. రహమానుల్లా గుర్బాజ్ 11 ఐపీఎల్ మ్యాచ్‌లు, 227 పరుగులు, 136.74 స్ట్రైక్ రేట్ తో వేగంగా పరుగులు చేయడంలో ప్రసిద్ధి చెందిన గుర్బాజ్, వికెట్ కీపింగ్‌లోనూ సమర్థుడు. కోల్‌కతా నైట్ రైడర్స్ లో గత సీజన్లో ఆడిన గర్బాజ్ పవర్‌ప్లేలో అతని దూకుడు బ్యాటింగ్ జట్టుకు అదనపు బలాన్ని చేకుర్చింది. ఈ ఆరుగురు ఆటగాళ్లు తమను తాము నిరూపించు కుంటూనే జట్ల విజయాల్లో కీలకంగా మారే సత్తా ఉన్న ప్లేయర్లే. వీరిలోని ప్రతిభను గుర్తించి ఈ సారైనా భారీ ధరకు దక్కించుకుంటారని వారు ఈ అండర్‌రేటెడ్ ప్లేయర్లు ఆశిస్తున్నారు.

# ఐసీసీకి తలనొప్పిలా మారిన బీసీసీఐ, పీసీబీ వివాదం..



ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ), పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) మధ్య పోరు కొనసాగుతోంది. ఇది అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)ని ఇబ్బంది పెట్టింది. దీంతో ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను విడుదల చేయలేకపోయింది. ఈ క్రమంలోనే పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ ప్రకటన వ్యవహారం మరింత క్లిష్టతరం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ దేశంలోనే టోర్నీకి ఆతిథ్యం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఎప్పుడు విడుదల అవుతుంది? ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఓ పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఎట్టి పరిస్థితుల్లో ఐసిసి ఈ వారం షెడ్యూల్‌ను విడుదల చేస్తుందని చాలా నివేదికలు పేర్కొంటున్నాయి. షెడ్యూల్‌ను ఈ నెల మొదట్లో విడుదల చేయాల్సి ఉంది. అయితే, భద్రతా సమస్యల కారణంగా భారత క్రికెట్ జట్టును పాకిస్తాన్‌కు పంపడానికి నిరాకరించడంతో అది ఆలస్యం అయింది. టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో ఆడాలని బీసీసీఐ కోరుతోంది. కానీ, పీసీబీ నిరాకరించింది. ఇప్పుడు ఈ అంశంపై ఐసీసీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మొహ్సిన్ నక్వీ ఏం చెప్పారంటే ఒకవేళ టోర్నమెంట్‌ను పాకిస్తాన్ నుంచి తరలించినా లేదా హైబ్రిడ్ మోడల్‌లో ఆడినా, పాకిస్తాన్ ఈ టోర్న నుంచి వైదొలగవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్ క్రికెట్‌కే కాదు ఐసీసీకి కూడా కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్‌లో జరుగుతుందని సోమవారం పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ తెలిపారు. ఐసిసి తన విశ్వసనీయతను కాపాడుకోవాలని అభ్యర్థించాడు. బిసిసిఐకి ఏవైనా ఆందోళనలు ఉంటే, దానిని పిసిబితో పరిష్కరించుకోవచ్చని సూచించాడు. ముందు మూడు మార్గాలు.. 1. ఐసీసీ కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. అది అంత సులభం కాదు. భారత్‌ను పాకిస్తాన్‌లో ఆడమని అడగవచ్చు లేదా భారత్‌ను ట్రోఫీ నుంచి తప్పించవచ్చు. టీమ్ ఇండియా స్థానంలో, క్వాలిఫైయింగ్‌లో విజయం సాధించని ఇతర ఉన్నత ర్యాంక్ జట్టును చేర్చుకోవచ్చు. అయితే, ఇది జరిగేలా కనిపించడం లేదు. భారత జట్టు లేకుండా ఐసీసీ ఏదైనా టోర్నీ నిర్వహిస్తే ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఆ టోర్నీ ఉత్సాహంగా ఉండదు. బ్రాడ్‌కాస్టర్ కూడా దీనికి అంగీకరించదు. 2. హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించే అవకాశం కూడా కి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, పాకిస్తాన్ ఖచ్చితంగా ఆతిథ్య హక్కులను కలిగి ఉంటుంది. కానీ, టీమ్ ఇండియా తన మ్యాచ్‌లను వేరే దేశంలో ఆడవచ్చు. 3. ఐసీసీ మొత్తం టోర్నమెంట్‌ను పాకిస్తాన్ వెలుపలికి మార్చడం మూడవ ఎంపిక.

# స్పోర్ట్స్

## ఏడాదిలోపే ఆ ఐపీఎల్ రికార్డ్ బ్రేక్.. బాంబ్ పేల్చిన టీమిండియా ప్లేయర్

: ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలానికి రంగం సిద్ధమైంది. ఒక వారం తర్వాత, అన్ని ఫ్రాంచైజీలు సౌదీ అరేబియాలోని జెడ్డాలో తమ క్యాంపులో స్టార్ ఆటగాళ్లను చేర్చుకోవడానికి పోటీపడుతుండడం కనిపిస్తుంది. ఈ క్రమంలో వెటరన్ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ భారీ అంచనాలు వేశాడు. ఈసారి అత్యంత ఖరీదైన ఆటగాడి రికార్డు బద్దలవుతుందని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2024 వేలంలో మిచెల్ స్టార్క్ ఈ రికార్డును నెలకొల్పాడు. కోల్‌కతా జట్టు రూ. 24.75 కోట్లు వెచ్చించి స్టార్క్‌ని తమ క్యాంపులో చేర్చుకుంది. నిమిషాల వ్యవధిలోనే కమిన్స్ రికార్డు బద్దలు.. 2023 వేలం ఉత్కంఠతో నిండిపోయింది. ఈ వేలంలో పాట్ కమిన్స్‌ను హైదరాబాద్ జట్టు రూ. 20.50 కోట్లకు కొనుగోలు చేసి ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. అయితే కొన్ని నిమిషాల్లోనే స్టార్క్ ఈ రికార్డును ధ్వంసం చేశాడు. ఇప్పుడు ఈ రికార్డు ఏడాది వ్యవధిలో మరోసారి బద్దలవుతుందని ఇర్ఫాన్ పఠాన్ జోస్యం చెప్పుకొచ్చాడు. స్టార్క్ రికార్డును ఎవరు బ్రేక్ చేస్తారు? 2025 మెగా వేలంలో చాలా మంది గొప్ప ఆటగాళ్లు హాజరు కానున్నారు. ఈ ఆటగాళ్ల కోసం జట్లు తప్పనిసరిగా సన్నద్ధమై ఉండాలి. ఇషాన్ కిషన్, మహమ్మద్ షమీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ సహా పలువురు ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నారు. అయితే అందరి దృష్టి పంత్‌పైనే ఉంటుంది. ఇర్ఫాన్ పఠాన్ పంత్ పేరును కూడా పోస్ట్‌లో చేర్చాడు. అతను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లో పోస్ట్ చేసి, 'మిచెల్ స్టార్క్ వేలం రికార్డు ప్రమాదంలో ఉంది. రిషబ్ పంత్ దానిని బ్రేక్ చేయవచ్చిన తెలుస్తోంది. షాకిచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్.. ఐపీఎల్ మెగా వేలానికి ముందు రిషబ్ పంత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌ను విడుదల చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. నిలుపుదల జాబితా విడుదలకు ముందే పంత్ ఈ విషయాన్ని సూచించాడు. పంజాబ్ కింగ్స్ వద్ద అతిపెద్ద పర్స్ ఉంది. మెగా వేలంలో జట్టుకు ఇంకా రూ.110 కోట్లు మిగిలి ఉన్నాయి. పంత్‌కు ఎంత ధర చెల్లిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## పర్సు వాల్యు 41 కోట్లు..

### ఆ కీలక ప్లేయర్ల కోసం రాజస్థాన్ రాయల్స్ వ్యూహం



రాజస్థాన్ రాయల్స్ తమ ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన వ్యూహాన్ని సిద్ధం చేస్తోంది, నవంబర్ 24, 25 తేదీలలో జెడ్డాలో జరగనున్న ఈ వేలంలో కీలక ఆటగాళ్లను దక్కించుకునే పనిలో పడింది ఆర్ఆర్.. ఇప్పటికే ఆరుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ఈ జట్టు, తమ జాబితాను పూర్తి చేయడానికి వారి పర్సులో ?41 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. 41 కోట్ల అతి తక్కువ బడ్జెట్ తోనే 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలన్ని రాయల్స్ వేలాన్ని పూర్తిచేయాల్సిన అవసరముంది. సంజు శాంసన్‌ను కెప్టెన్‌గా కొనసాగిస్తూ, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ధృవ్ జురేల్, షిమ్రాన్ హెట్మైర్, ఇంకా అన్‌క్యాప్డ్ ప్లేయర్ సందీప్ శర్మలను రిటైన్ చేశారు. జట్టు మేనేజ్‌మెంట్ వ్యూహాత్మక దృష్టితో ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఇక్కడ అందరిని ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే, స్టార్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్‌ను వదిలివేయడం. బట్లర్ స్థానంలో రాజస్థాన్ తమ బ్యాటింగ్‌ను బలపరచడానికి గతంలో ఆ జట్టుకు ఆడిన దక్షిణాఫ్రికా ఆటగాడు డేవిడ్ మిల్లర్‌ను పరిశీలించే అవకాశం ఉంది. జట్టు బౌలింగ్ విభాగంలో కూడా గ్యాప్‌లను పూరించాల్సి ఉంది. దక్షిణాఫ్రికా ఆటగాడు జెరాల్డ్ కోట్జీ, భారత బౌలర్ టీ. నటరాజన్ లాంటి ఆటగాళ్లు ఆర్ఆర్ ప్రధాన లక్ష్యాలుగా కనిపిస్తున్నారు. గత సీజన్‌లో జట్టుకు అత్యధిక వికెట్లు తీసిన యజ్వేంద్ర చాహల్‌ను మళ్లీ జట్టులోకి తీసుకోవడంపై ఆ ప్రాంచైజీ ఆలోచిస్తోందట. ఆల్‌రౌండర్, బౌలింగ్ ఎంపికలను బలపరచడంపై జట్టు దృష్టి సారించనుంది. ద స్పోర్టింగ్ న్యూస్ ప్రకారం, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర, భారత ప్రముఖ బౌలర్ అర్షదీప్ సింగ్, అలాగే అనుభవజ్ఞులైన ట్రెంట్ బౌల్ట్, మార్కస్ స్టోయినిస్ వంటి ఆటగాళ్లను జట్టు తమ జాబితాలో చేర్చుకోవచ్చు. తక్కువ నిధులతో బడ్జెట్-ఫ్రెండ్లీ విదేశీ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయడం వారి ముందు ఉన్న సవాల్.. ఇంగ్లండ్ ఆటగాడు జాకబ్ బెథెల్ ని తీసుకోవడం కోసం ఆ జట్టు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ దృష్టిపెట్టబోయే కీలక ప్లేయర్లు.. 1. బ్యాటింగ్ విభాగం: డేవిడ్ మిల్లర్ (దక్షిణాఫ్రికా): బట్లర్ స్థానంలో వచ్చే బెస్ట్ చాయిస్. రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్): టీ20లో ఆల్‌రౌండర్ కాస్త బ్యాటింగ్‌కు సపోర్ట్ ఇస్తాడు. 2. బౌలింగ్ విభాగం: యుజ్వేంద్ర చాహల్: గత సీజన్‌లో టాప్ వికెట్ టేకర్, అతన్ని తిరిగి జట్టులోకి తీసుకోవడం ప్రాధాన్యత. గెరాల్డ్ కోయెట్జీ యువ పేసర్ మరియు డెత్ ఓవర్ స్పెషలిస్ట్. నటరాజన్: ఇండియన్ పేసర్, డెత్ బౌలింగ్‌లో నైపుణ్యం కలవాడు. అర్షదీప్ సింగ్: టీ20లో భారత ప్రధాన పేసర్. 3. ఆల్‌రౌండర్లు: ట్రెంట్ బౌల్ట్ అనుభవజ్ఞుడు, బౌలింగ్‌లో కీలక ప్రాతినిధ్యం. మార్కస్ స్టోయినిస్ (ఆస్ట్రేలియా): పవర్ హిట్టింగ్ మరియు ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్. జాకబ్ బెథెల్ (ఇంగ్లాండ్): తక్కువ బడ్జెట్‌లో మంచి ఆప్షన్.

## ఉలఝ్‌తో ముందుకొచ్చిన జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ శుక్రవారం ఉలఝ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కథల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కెరీర్‌ను మార్చే అవకాశమైనా.. జుట్టు లేకుండా కనిపించే పాత్రను అంగీకరించను అన్నారు. 'ఎలాంటి పాత్రలో నటించకూడదని నిర్ణయించుకున్నారు?' అని యాంకర్ అడగ్గా జాన్వీ స్పందించారు. హెయిర్ లేకుండా నటించాల్సి వస్తే నేనెప్పుడూ సున్నితంగా తిరస్కరిస్తా. ఎంత కష్టమైన పాత్రైనా చేస్తాను కానీ జుట్టు లేకుండా కనిపించేందుకు ఇష్టపడను. 'ఉలఝ్'లోని పాత్ర కోసం దర్శకుడు నా హెయిర్‌ను కొంత కట్ చేయాలని సూచించారు. అందుకు నేను ఆయనతో గొడవపడ్డా నా తొలి సినిమా 'ధడక్' కోసం జుట్టు కత్తిరించుకున్నా. 'ఎందుకిలా చేశావ్?' అంటూ మా అమ్మ అరిచింది. ఏ రోల్ కోసమైనా హెయిర్ కట్ చేసుకోవద్దని చెప్పింది. నా జుట్టంటే ఆమెకు అంత ఇష్టం. మూడ్రోజులకోసారి ఆయిల్ రాసి మసాజ్ చేస్తది. అమ్మ కారణంగానే హెయిర్ కట్ చేసుకోను' అని అంది జాన్వీకపూర్. గుల్షన్ , జాన్వీకపూర్, రోషన్ మాథ్యు కలిసి నటించిన చిత్రమిది. దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందింది. జాతీయ అవార్డు గ్రహీత సుధాన్షు సరియా దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆమె తెలుగులో దేవర చిత్రంలో నటిస్తోంది. రెండు పార్టులుగా ఈ చిత్రం తెరకెక్కనుంది. తదుపరి రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కే చిత్రంలో ఆమె అవకాశం అందుకుంది.






## ఓటిటిలోకి ప్రియదర్శి డార్లింగ్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మిశ్రమ స్పందనను తెచ్చుకుంది. ఇప్పుడు ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. కథ విషయానికి వస్తే.. ఒక ట్రావెల్ ఏజెన్సీలో పని చేసే రాఘవకు పెళ్లి చేసుకొని హనీమూన్‌కు పారిస్ వెళ్లాలని కలలు కంటూ ఉంటాడు. ఈక్రమంలో ఒకటి రెండు సంబంధాలు పెళ్లి వరకు వచ్చి డిప్రెషన్‌లోకి వెళతాడు. అలాంటి సమయంలో ఆనంది (నభ నటేష్) పరిచయం అవడం, వివాహం చేసుకోవడం జరిగి పోతాయి. తీరా అసలువిషయం అప్పుడే మొదలవుతుంది. ఆనందికి మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ అనే వ్యాధి ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఆమె ఏ నిమిషం ఎలా ఉంటుంది, ఎలా ప్రవర్తిస్తుందనే విషయం అసలు అంతుచిక్కదు. ఈ నేపథ్యంలో రాఘవ ఆనందితో ఎలా కాపురం చేశాడు, హనీమూన్ కల తీరిందా లేక ఇద్దరూ విడిపోయారా? అసలు ఆనంది ఎవరు, ఆమె నేపథ్యం ఏంటి? ఆమె గతం గురించి తెలిసిన రాఘవ చివరికి ఏమి చేశాడు? అనే ఆసక్తికరమైన కథకథనాల చుట్టూ సినిమా సాగుతూ నవ్వులు పూయిస్తుంది. ఇప్పుడు ఈ చిత్రాన్ని నెల రోజులలోనే ఈ నెల 13వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. సో ఎవరైతే థియేటర్లలో మిస్సయ్యారో ఇక ఇంట్లోనే కుటుంబంతో కలిసి చూసి ఆనందించండి.



## దర్శకధీరుడు రాజమౌళిపై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళిపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూపొందించిన డాక్యుమెంటరీ విడుదలైంది. 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో తీసుకొచ్చిన ఈ డాక్యుమెంటరీ తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందుకు సంబంధించిన ప్రోమోను నెట్‌ఫ్లిక్స్ పంచుకుంది. అందులో టాలీవుడ్, బాలీవుడ్, హాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్, ప్రభాస్‌లతో పాటు హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్, బాలీవుడ్ ప్రముఖుడు కరణ్ జోహార్‌లు కూడా వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.



## విజయ్ దేవరకొండ చిత్రం వచ్చే ఏడాదికి విడుదల

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' నుంచి పోస్టర్ వచ్చి నెలలు గడిచిపోవడంతో అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. మూవీ విడుదల తేదీని ప్రకటిస్తూ నిర్మాత ఓ పోస్టర్ షేర్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపారు. 7 ఏళ్లుగా గౌతమ్ తిన్ననూరితో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనపై నమ్మకంతో చెబుతున్నాను.. ఈసారి మళ్లీ రౌడీ హీరో విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. ఆగస్టులోనే దీని టైటిల్‌ను ప్రకటిస్తాం అని పేర్కొన్నారు. 'విధి పిలిచింది.. రక్తపాతం ఎదురుచూస్తోంది.. కొత్త రాజు ఉద్భవిస్తాడు' అనే క్యాప్షన్‌ను పంచుకున్నారు. పస్తుతం దీని షూటింగ్ శ్రీలంకలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణసంస్థ స్పందించింది. డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. ఇందులో విజయ్‌దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## అక్షయ్ ఖేల్‌ఖేల్‌మే ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, తాప్సీ పన్ను ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం 'ఖేల్ ఖేల్ మే'. ఈ సినిమాకు ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. కామెడీ , ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో వాణి కపూర్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్, ప్రగ్యా జైస్వాల్, ఫర్దీన్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తే.. తమిళంలో హిట్ అయిన లవ్ టూడే సినిమా స్టోరీ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. అక్షయ్ కుమార్, తాప్సీ, వాణి కపూర్ అంతా ఫ్రెండ్స్. ఒక పార్టీలో వీళ్లందరు కలుసుకోని ఒక గేమ్ ఆడదాం అనుకుంటారు. ఇంతకీ ఆ గేమ్ ఏంటి అంటే.. అందరు తమ ఫోన్స్ అన్ లాక్ చేసి చూపించాలి. అయితే ఆ ఫోన్స్‌లో ఏం ఉంది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రస్తుతం జనరేషన్‌లో మొబైల్స్‌కి అలవాటు పడిన జనాలు ఏం చేస్తున్నారు. ఏం చూస్తున్నారు అనే స్టోరీతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రం 2016 ఇటాలియన్ కామెడీ థ్రిల్లర్ 'పర్ఫెక్ట్ స్టేం÷-రజర్స్ కి రీమేక్.







## కాలం చెల్లిన కథతో.. తిరగబడరసామీ !

గతవారం 'పురుషోత్తముడు' అంటూ పలకరించిన రాజ్‌తరుణ్ ఈ శుక్రవారం 'తిరగబడరసామీ' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో రాజ్‌తరుణ్ వ్యక్తిగత జీవితం, వివాదాలు హాట్‌టాపిక్.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బ్యాక్ టు బ్యాక్ వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందన్న ఆసక్తి కలుగుతోంది. గిరి (రాజ్‌తరుణ్) చిన్నప్పుడే అమ్మానాన్నలకు దూరమవుతాడు. అనాథలా పెరిగి పెద్దవుతాడు. తనలా కుటుంబాలకు దూరమైన వాళ్లని వెతికిపట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించడమే పనిగా పెట్టుకుంటాడు. అలా అతని పేరు అందరికీ తెలిసిపోతుంది. ఓ టీవీ ఇంటర్వ్యూలో గిరిని చూసిన శైలజ (మాల్వి మల్హోత్రా) దగ్గరవుతుంది. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమలో పడతారు. పెళ్లితో ఒక్కటవుతారు. ఇంతలో కొండారెడ్డి (మకరంద్ దేశ్‌పాండే) ముఠా శైలజ కోసం వేట మొదలుపెడుతుంది. గిరి గురించి తెలుసుకుని అతన్ని కూడా పిలిపించి శైలజని వెతికి పెట్టాలని లేదంటే ప్రాణాలతో ఉండవని బెదిరిస్తాడు. తన భార్య శైలజ రూ.2 వేల కోట్ల ఆస్తికి వారసురాలని తెలిశాక గిరి ఏం చేశాడు? ఇంతకీ శైలజకీ, కొండారెడ్డికీ సంబంధ మేమిటి? తన భార్యని కాపాడుకోవడం కోసం గిరి ఏం చేశాడు? తదితర విషయాలతో కథ సాగుతుంది.ఒకవైపు వెబ్‌సిరీస్‌లు కట్టి పడేస్తున్నాయి. మరోవైపు లార్జర్ దేన్ లైఫ్ తరహా భారీ సినిమాలు థియేటర్లలో వారానికొకటి సందడి చేస్తున్నాయి. వీటి మధ్య పరిమిత వ్యయంతో కూడిన సినిమా చూడాలంటే అందులో ఏదో ప్రత్యేకత ఉండి తీరాల్సిందే. కథ, కథనాల్లో కొత్తదనం.. హాస్యం.. హృద్యమైన భావోద్వేగాలో ఇలా ప్రేక్షకుడిని కట్టిపడేయాల్సిన అంశం ఉండాలి. మూసధోరణిలో సాగే సినిమాలకైతే ఎప్పుడో మంగళం పాడేశాడు నవతరం ప్రేక్షకుడు. అది ప్రతిసారీ రుజువవుతున్నా ఇంకా ఆ తరహా ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. 'తిరగబడర సామీ' కూడా ఆ తాను ముక్కే. ఊహకు అందే కథ, కథనాలతో ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు ఈ సినిమా. ప్రేక్షకుడి మనసును తాకే భావోద్వేగాలు, కాసేపు కాలక్షేపాన్నిచ్చే హాస్యం కానీ మచ్చుకైనా కనిపించవు. యువ జంట నటించిన సినిమా కదా, సరదా సన్నివేశాలు, ప్రేమ నేపథ్యమేదైనా ఉంటుందేమో అని ఆశిస్తే అదీ భంగపాటే. కొండారెడ్డి ముఠా వేట, హీరో హీరోయిన్ల పరిచయ సన్నివేశాలు, ఆ తర్వాత ప్రేమ, పెళ్లి... ఇలా సాదాసీదాగా సాగుతుంది చిత్రం. విరామం ఎపిసోడ్ కూడా ప్రేక్షకుడు ఊహించిందే. విరామం తర్వాత శైలజని కొండారెడ్డి ముఠా నుంచి కాపాడుకోవడం కోసం హీరో వేసే ఎత్తుగడలు, ఆమె నేపథ్యంతో సాగే కొన్ని సన్నివేశాలు పర్వాలేదనిపించినా, ఆ తర్వాత మళ్లీ మామూలే. కొండారెడ్డి ముందుకెళ్లి హీరో ఎలా తిరగబడ్డాడనేది పతాక సన్నివేశాల్లో చూపించారు. రెండు గంటల నిడివి కూడా లేని ఈ సినిమా, కాలం చెల్లిన కథ, పాత్రలు, సన్నివేశాలతో ప్రేక్షకుల సహనానికి పరీక్షలా అనిపిస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com